



# ప్రజా జ్యోతి

ప్రతిఅక్షరం - ప్రజల కోసం

వరంగల్

బుధవారం 2 అక్టోబర్ 2024

హన్మకొండ-భూపాలపల్లి-ములుగు-మహబూబాబాద్-జనగాం


# రైతన్నకు మొండిచెయ్యి..

**రుణమాఫీ అందని రైతులెందరో!**


**నేటికీ జాడలేని రైతు భరోసా**

**వానకాలం అవస్థల ఎవుసం**

**కొత్త రుణాలూ అరకొరే సాగర్‌లో నీళ్లున్నా సాగునీటికి కటకట**

**రైతన్నను వెంటాడుతున్న ప్రభుత్వ వైఫల్యాలు**

**ముగిసిన వానకాలం నేటి నుంచి యాసంగి షురూ**



**డోర్నకల్ అక్టోబర్ 1( ప్రజా జ్యోతి)....**

వ్యవసాయంలో రైతులకు వానకాలం సీజన్ కీలకం. తరితోపాటు మెట్ట పంటలతో భూములన్నీ సాగులోకి వస్తాయి. ఏప్రిల్‌లో భూములను చదును చేయడం, ఆ తర్వాత దుక్కులు దున్నడంతో మొదలయ్యే వానకాలం సీజన్ సెప్టెంబర్‌తో ముగుస్తుంది. అక్టోబర్ నుంచి యాసంగి సీజన్ మొదలవుతుంది. సోమవారంతో వానకాలం సీజన్ ముగిసినా వ్యవసాయంలో కీలకమైన సాగునీటి విడుదల, రైతు భరోసా, రుణమాఫీ, కొత్త రుణాల జారీ వంటి విషయాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు మొండిచెయ్యి చూపింది. గతంలో కేసీఆర్ సర్కార్‌లో రైతుల అవసరాలకు తగ్గట్లుగా ప్రభుత్వం ఎంతో తోడ్పాటును అందించింది. ప్రస్తుతం కాంగ్రెస్ సర్కారు మాటలకే పరిమితమై క్షేత్రస్థాయిలో

-మిగతా 2లో



# బ్యాంకర్లు సహకరించాలి

**వరంగల్ సిటీ, అక్టోబర్ 1(ప్రజాజ్యోతి):**

ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలపై బ్యాంకర్లు దృష్టి సారించి వాటిని విజయవంతం చేసేందుకు సహకరించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా అన్నారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో కలెక్టర్ బ్యాంకర్లతో 2024-25 మొదటి త్రైమాసిక డిస్ట్రిక్ట్ కన్సల్టేటివ్ మీటింగ్ (డీసీసీ) సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలను నిర్వహించేందుకు బ్యాంకర్లు సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో మొదటి మూడు నెలలు బ్యాంకర్లు ప్రజలకు ఎలాంటి సహకారాలు అందించారో వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో (24 -25) రూ. 6642.62 కోట్ల రూపాయలను లక్ష్యంగా ఎంచుకోగా ఏప్రిల్ నుండి జూన్ వరకు రూ.2261.85 కోట్లను రుణాల రూపంలో ఇచ్చారని, 34.08 శాతం లక్ష్యాన్ని సాధించామని ఎల్డీఎం హోవేలి రాజు వివరించారు. పీఎం సన్నిధి పథకంలో భాగంగా ఇప్పటివరకు 57,212 మంది వీధి వ్యాపారులకు మెప్మా ద్వారా రుణాలు మంజూరు చేసినట్టు చెప్పారు. పంట రుణాలకు గాను 1802.08 కోట్ల

-మిగతా 2లో

# రైతన్నకు మొండిచెయ్యి..

-మొదటి పేజీ తరువాయి

రైతుల పట్ల నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నదన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

**అందని రైతు భరోసా**

వ్యవసాయాన్ని పండుగలా మార్చాలన్న ఉద్దేశ్యంతో కేసీఆర్ సర్కార్ 2018 వానకాలం సీజన్ నుంచి రైతుబంధు పేరుతో పెట్టుబడి సాయానికి శ్రీకారం చుట్టింది. తొలుత ఎకరాకు రూ.4వేల చొప్పున ప్రారంభించి తర్వాత రూ.5వేలకు పెంచింది. ఏటా రెండు సీజన్లల్లో రైతుబంధు డబ్బును నేరుగా రైతుల ఖాతాల్లో జమ చేస్తూ వచ్చింది. 2023 వానకాలంలో పట్టాదారు పాస్‌పుస్తకం ఉన్న ప్రతి రైతుకూ ఎకరాకు రూ.5వేల చొప్పున పెట్టుబడి సాయం అందించింది. వరుసగా 11వ సీజన్‌గా గత వానకాలంలో ఉమ్మడి జిల్లాలోని 11లక్షల మంది రైతులకు రూ.1,300 కోట్లను పెట్టుబడి సాయంగా వారి ఖాతాల్లో జమ చేసింది. గతేడాది జూన్ 26 మొదలు చివరి రైతు వరకు సాయం అందించింది. క్రమం తప్పకుండా రైతుబంధు డబ్బు జమ చేయడంతో రైతులు సాగులో నిలదొక్కుకోగలిగారు. 2014.. తెలంగాణ రాష్ట్రం ఏర్పడే నాటికి ఉమ్మడి జిల్లాలో 13లక్షల ఎకరాల్లో మాత్రమే పంటలు సాగు అయ్యేవి. పెట్టుబడి సాయంగా ఇచ్చే రైతుబంధుకుతోడు నిరంతర ఉచిత విద్యుత్, సాగునీటి కల్పనకు కేసీఆర్ ప్రభుత్వం ప్రాధాన్యం ఇవ్వడంతో 22లక్షల ఎకరాలకు సాగు విస్తీర్ణం పెరిగింది. కాగా, ఇప్పుడు పంటల సాగు ఆరంభంలో కీలకమైన రైతు బంధుపై కాంగ్రెస్ ప్రభుత్వం కక్ష గట్టినట్లు వ్యవహరిస్తున్నది. రైతుబంధును రైతుభరోసాగా పేరు మార్చి ఎకరాకు వచ్చే సాయాన్ని కూడా 7,500 రూపాయలకు పెంచుతామని ప్రకటించినా.. వానకాలం సీజన్ ముగిసే వరకు కూడా అందించలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పిన ప్రకారం రైతుభరోసా అందిస్తే రూ.2వేల కోట్లకు అటూఇటుగా రైతులకు దక్కేవి. ఇప్పుడు యాసంగి సీజన్ కూడా షురూ అవడంతో అసలు రైతుభరోసా ఇస్తారో, లేదోనన్నది ప్రశ్నార్థకంగా మారింది.

**కొత్తగా పంట రుణాలేవి?**

వానకాలంలో సీజన్‌లో ప్రభుత్వ తీరుతో బ్యాంకులు కూడా తీవ్ర అయోమయంలో పడ్డాయి. రుణమాఫీపై స్పష్టత లేకపోవడంతో బ్యాంకులు రైతులకు కొత్తగా పంట రుణాలు ఇవ్వడంలో ఆచితూచి వ్యవహరిస్తున్నాయి. దాంతో వార్షిక రుణ ప్రణాళికలో సగం మాత్రమే పంట రుణాలు రైతులకు అందాయి. వాటిల్లోనూ చాలా వరకు రుణమాఫీ జరిగిన రైతులకే కొత్త రుణాలు ఇచ్చాయి. రుణమాఫీ కోసం ఎదురుచూస్తున్న రైతుల్లో మెజార్టీ భాగం కొత్తగా పంట రుణాలకు నోచలేదు. ఓవైపు పెట్టుబడి సాయంగా అందాల్సిన రైతు భరోసా డబ్బులు రాక‌ కొత్తగా పంట రుణాలు లేక రైతులు ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. లీడ్‌బ్యాంక్ అధికారుల లెక్కల ప్రకారం ఉమ్మడి జిల్లాలో ఈ సీజన్‌లో రూ.18,469 కోట్ల పంట రుణాలకు గానూ కేవలం రూ.9,100 కోట్ల మేరకే జారీ చేశారు. లక్ష్యంలో 50 శాతమే కొత్త పంట రుణాలు అందాయి. ఎన్నో ఆశలు పెట్టుకున్న రుణమాఫీ కాక, రెగ్యులర్‌గా రావాల్సిన రైతుభరోసా అందక, కొత్త పంట రుణాలు లేక వానకాలం అంతా రైతులకు నిరాశే మిగిలింది.

**సగంలోనే నిలిచిన రుణమాఫీ**

కాంగ్రెస్ సర్కార్ ఆర్భాటంగా ప్రకటించిన 2లక్షల రుణమాఫీ సగంలోనే నిలిచిపోయింది. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో మొత్తం 6 లక్షల మంది రైతులు రుణమాఫీకి అర్హులుగా ఉంటారని అంచనా వేసినా, ఆచరణలో మాత్రం 3.39లక్షల మందికే వర్తింపజేశారు. ఇంకా రెండున్నర లక్షల మంది రైతులు రుణమాఫీ కోసం ఎదురుచూస్తున్నారు. చెప్పులు అరిగేలా అధికారులు, బ్యాంకుల చుట్టూ ప్రదక్షిణ చేస్తున్నారు. రేషన్ కార్డు ప్రమాణికంగా తీసుకోవడంతో అర్హులైన రైతులెందరో రుణమాఫీకి దూరమయ్యారు. రుణమాఫీ కాని రైతులకు భరోసా ఇచ్చే వారే కరువయ్యారు. రేషన్‌కార్డు లేని వారి విషయంలో కుటుంబ నిర్ధారణ సర్వే పేరుతో నెలన్నర రోజులుగా కాలయాపన చేస్తున్నారు. ఆధార్ కార్డు, పట్టాదారు పాస్‌పుస్తకం, బ్యాంకు అకౌంట్ నెంబర్లల్లో తప్పుల సవరణ, పేర్లలో తేడాల సవరణతోనూ వేలాది మంది రైతు బంధుకు దూరమయ్యారు. వారి వివరాల సేకరణ ఎప్పుడన్నది ప్రభుత్వం చెప్పడం లేదు. దాంతో రైతులంతా తీవ్ర ఆగ్రహంతో ఉమ్మడి జిల్లా అంతటా ధర్నాలు, రాస్తారోకోలు చేస్తున్నారు. ఇదే సమయంలో గతంలో కేసీఆర్ సర్కారు లక్ష రుణమాఫీలో భాగంగా ఉమ్మడి జిల్లాలో రూ.99,999 వరకు రుణమాఫీ చేసిన విషయం తెలిసిందే. ఆ మేరకు 4.08 లక్షల మంది రైతులకు రూ.2,159 కోట్లను రుణమాఫీ చేసింది. కానీ నేటి కాంగ్రెస్ సర్కార్ 2 లక్షల వరకు రుణమాఫీ చేసినా రైతుల సంఖ్య 3.39లక్షలకు దాటకపోవడం గమనార్హం. దాంతో మిగతా వారికి రుణమాఫీ ఎప్పుడన్నది తెలియని పరిస్థితి నెలకొంది.

**సాగునీటికి తప్పని రణం**

ప్రకృతి కరుణించి కృష్ణానది ఉప్పొంగినా ఆ నీటిని సాగు అవసరాలకు మళ్లించడంలోనూ ప్రభుత్వం వైఫల్యం కొట్టొచ్చినట్లు కనిపించింది. నిత్యం సాగునీటి కోసం రైతుల చేసిన ఆందోళనలే అందుకు సాక్ష్యం. నాగార్జునసాగర్ నుంచి వందల టీఎంసీల నీరు సముద్రంలో కలిసినా సాగర్ ఎడమ కాల్వతోపాటు ఏఎమ్మార్పీ ప్రధాన కాల్వ, వరద కాల్వల పరిధిలోని ఆయకట్టు చివరి భూములు సాగునీటికి నోచలేదు. ఎడమ కాల్వకు గండ్లు పడడంతో పలు దఫాలుగా నీటి విడుదల నిలిచిపోయి అనేకచోట్ల పంటలు ఎండిపోయాయి. మేజర్ల కింద చివరి భూములకు సైతం ఆరంభంలో నీరు పారలేదు. మరోవైపు ఏఎమ్మార్పీలో నాలుగు మోటార్లకు గానూ మూడే పని చేశాయి. ప్రభుత్వ నిర్లక్ష్యంతో ఒక మోటార్ సీజన్ మొత్తం రిపేర్‌లోనే ఉండడంతో కీలకమైన డి-37, 39, 40 డిస్ట్రిబ్యూటరీ పరిధిలోని చెరువులు, కుంటలకు నీళ్లు చేరలేదు. 80 వేల ఎకరాలకు నీరు అందించాల్సిన వరద కాల్వ ఆయకట్టులో సైతం నిత్యం రైతుల ఆందోళనలే సాగాయి. ఆయకట్టు చివరలోని మాడ్గులపల్లి, తిప్పర్తి మండలాల్లోని 30వేల ఎకరాల్లో అరకొరగా నీరు అందింది. దాంతో పండ్ల తోటలు, వరి సాగుకు తీవ్ర ఇబ్బందులు ఎదురయ్యాయి. స్థానికంగా చెప్పుకోదగిన వర్షాలు లేకపోవడంతో కాల్వల ద్వారా సాగునీటి కోసం రైతులు అవస్థ పడ్డారు. ప్రభుత్వం వైపు పర్యవేక్షణ లోపం, జిల్లా మంత్రుల పట్టింపులేనితనంతో రైతులు సాగు నీటి కోసం తండ్లాడాల్సి వచ్చింది.

# రాజీనామా ఎవరు చేయాలో సీఎం చెప్పాలే

**దేవుళ్లపై ఒట్లు పెట్టుకుని మోసం చేసిండ్లు**

**రాష్ట్రాన్నిఅల్లకల్లోలం చేస్తున్న రేవంత్ సర్కార్**

**మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్**



**మంథని :** రుణమాఫీ విషయంలో ఎవరు రాజీనామా చేయాలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమాధానం చెప్పాలని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ప్రశ్నించారు. మంగళవారం పెద్దపల్లి జిల్లా కలెక్టర్‌కు రైతులందరికి రుణమాఫీ చేయాలని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, మాజీ ఎమ్మెల్యే లు కోరుకంటి చందర్, దాసరి మనోహర్ రెడ్డి తో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పుట్ట మధు మాట్లాడుతూ ఖమ్మంలో జరిగిన కాంగ్రెస్ మీటింగ్‌లో పాల్గొన్న సీఎం రేవంత్‌రెడ్డి రైతులందరికి రుణమాఫీ చేస్తున్నం మాజీ మంత్రి హరీష్‌రావు ఇక రాజీనామా చేయి అంటూ మాట్లాడారని, ఇప్పటి వరకు పూర్తి స్థాయిలో రుణమాఫీ చేయకుండానే గొప్పలు చెప్పుకుంటున్న సీఎం రేవంత్‌రెడ్డి ప్రజలకు జవాబు చెప్పాలన్నారు. పెద్దపల్లి జిల్లా కలెక్టర్‌కు రుణమాఫీపై వినతిపత్రం ఇస్తామని తెలిసి జిల్లాలోని అనేక మంది రైతులు తరలివచ్చారని, ఏక్కేటి రాజయ్య అనే రైతు వచ్చిన తన రూ.35వేల రుణం మాఫీ కాలేదని చెప్తున్నాడని, దీనికి ఏమని సమాధానం చెప్తారని ఆయన ప్రశ్నించారు. ఆనాడు దేవుళ్లపై ఒట్లు పెట్టుకుని రైతులందరికి రుణమాఫీ చేస్తామని చెప్పి ఇప్పటి వరకు అనేక మంది రైతులకు రుణమాఫీ చేయాలేదన్నారు. పదేళ్ల కేసీఆర్ పాలనలో ఏ వర్గానికి అన్యాయం జరుగకుండా పరిపాలన జరిగిందని, అలాంటి పాలనలో ప్రజలను మభ్యపెట్టి మోసం చేసి అధికారంలోకి వచ్చిన చరిత్ర కాంగ్రెస్‌పార్టీదేనన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో సీఎం రేవంత్‌రెడ్డి పరిపాలన రాష్ట్రాన్ని అల్లకల్లోలం చేస్తోందని, ఏ ఒక్క వర్గం సంతృప్తిగా లేదన్నారు. ఇందిరమ్మ రాజ్యం అంటే కేవలం కాంగ్రెస్ పార్టీ పెద్దలే సంతోషంగా ఉండటమేనా అని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీలో కిందిస్థాయి నాయకులు, కార్యకర్తలు సైతం అసంతృప్తిగా ఉన్నారని, వారికి పథకాలు అందడం లేదన్నారు. ఇప్పటికైనా సీఎం రేవంత్‌రెడ్డి కళ్లు తెరిచి ప్రజలకష్టాలను గుర్తించాలని ఆయన హితవు పలికారు.

# బ్యాంకర్లు సహకరించాలి

-మొదటి పేజీ తరువాయి

రూపాయలు రైతులకు అందివ్వాలని లక్ష్యంగా పెట్టుకోగా జూన్ వరకు 351.16 కోట్ల రూపాయలు అందించారని వివరించారు. వ్యవసాయ రంగంలో ఈ ఆర్థిక సంవత్సరానికి గాను 3785.18 కోట్ల రూపాయలు లక్ష్యంగా పెట్టుకోగా రూ. 988.84 కోట్లు అందించినట్టు తెలిపారు. భారీ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు 997.63 కోట్ల రూపాయలకు గాను రూ. 541.51 కోట్లు, ప్రాధాన్యత ఉన్న రంగాలకు రూ. 4891.15 కోట్లకు గాను రూ. 1586.91 కోట్లు అందించినట్టు తెలిపారు. స్వయం సహాయక సంఘాలకు రూ. 628 కోట్లకు గాను రూ. 318.49 కోట్లు ఇచ్చినట్టు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీ కన్వీనర్ ఎల్డీఎం యాబీజ హావేలి రాజు, యూనియన్ బ్యాంకు డి ఆర్ హెచ్ మహేష్, ఆర్బీఐ ఏజీఎం పల్లవి, నాబార్డ్ ఏజీఎం రవి , డీఆర్డీఓ కౌసల్యాదేవి, జెడ్పి సీఈఓ రామిరెడ్డి, వ్యవసాయ అధికారి, ఇండస్ట్రియల్ అధికారి సల్మాన్ రాజ్, పశుసంవర్ధక శాఖ అధికారి బాలకృష్ణ, జిల్లా ఎస్సి కార్పోరేషన్ అధికారి సురేష్, సంబంధిత శాఖల అధికారులు, అన్ని బ్యాంకుల కంట్రోలర్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా బతుకమ్మ సంబరాలు



**మరిపెడ,అక్టోబర్01 (ప్రజా జ్యోతి) :**
మరిపెడ మున్సిపాలిటీ పరిధిలోని మరిపెడ ఉన్నత పాఠశాలలో నేడు బతుకమ్మ వేడుకలు ప్రధానోపాధ్యాయులు అనంతర రావు ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. బతుకమ్మ పండుగ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులు మరియు మహిళా ఉపాధ్యాయ బృందం ప్రకృతి సిద్ధమైన రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చారు.విద్యార్థులు మహిళలు బతుకమ్మ పాటలకు నృత్యాలు చేసి,ఆనందోత్సాహాలతో దగ్గర్లోని చెరువులో బతుకమ్మలను నిమజ్జనం చేశారు. ఈకార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు మరియు ఉపాధ్యాయ కార్యదర్శి రామ్మోహన్ బయగాని, ఉపాధ్యాయులు జనార్ధనా చారి, దేవుల,శ్రీశైలం, నెహ్రూ, స్వప్న,ప్రకాష్,శౌరి, రమేష్ రెడ్డి,లెనిన్, ప్రసాదరావు, సారయ్య,జహేదా బేగం,సురేష్, బాబురావు, రాజకుమారి,అనిత, సుధా,మంజు శ్రీ, పద్మ మరియు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# బతుకమ్మ పండుగ సంబరాలు



**చిట్యాల( ప్రజా జ్యోతి) :**
అక్టోబర్ 1,మండలంలోనిఆదర్శ పాఠశాల కళాశాల ప్రిన్సిపాల్ ఎం రమేష్ ఆధ్వర్యంలో మంగళవారం బతుకమ్మవేడుకలను ఘనంగా జరిపారు.కార్యక్రమంలో భాగంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ తెలంగాణ సాంస్కృతిని చాటి చెప్పే విధంగా బతుకమ్మ పండుగ ఉంటుందన్నారు బతుకమ్మ పండుగ తెలంగాణకి ఆదర్శంగా నిలుస్తూ ఆడపడుచులకు ఆనందదాయకాన్ని నెలకొల్పుతోందని తెలిపారు పాఠశాల ఆవరణంలో రకరకాల పూలతో చేసిన బతుకమ్మలను విద్యార్థిని విద్యార్థులు పండగలా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది రవీందర్ వెంకటేశ్వర్లు ధనలక్ష్మి వాణి సమీరా నిశాంత్ జోష్ణ దేవి ఆయేషా రాజు శివ వీరప్రసాద్ దివ్య నర్మదా సమ్మయ్య శ్రీకాంత్ రామస్వామి భాస్కర్ రాజు కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఆచార వ్యవహారాలకు ప్రతీక

**చిట్యాల( ప్రజా జ్యోతి ) అక్టోబర్ 1 :**
ఆచార వ్యవహారాలకు ప్రత్యేకగా బతుకమ్మ పండుగ నిలుస్తుందని స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు శ్రీరామ్ రఘుపతి అన్నారు. మంగళవారం స్థానిక ఉన్నత పాఠశాల ఆవరణలో విద్యార్థిని విద్యార్థులు బతుకమ్మవేడుకలను ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచంలో పూలనే దైవంగా కొలిచే మహొన్నతమైన పండుగ బతుకమ్మ అని ఆయన కొనియాడారు తీరక్క పూలతో బతుకమ్మను పేర్చి గౌరమ్మను పూజించే సాంస్కృతి తెలంగాణకే తలమానికమని అన్నారు. ఈ కార్యక్రమంలో నీలిమారెడ్డి సరళ దేవి సుజాత విజయలక్ష్మి కల్పన బుజ్జమ్మ లలిత రాజమౌళి బుర్ర సదయ్య రామనారాయణ ఉస్మానాలి గడ్డం శంకర్ పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ సూరం సాంబమూర్తి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు

# ఇస్లామియా గ్రౌండ్స్ లో ఫన్ ఫెయిర్ ఎగ్జిబిషన్ ప్రారంభం

**– ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించిన మంత్రి కొండా సురేఖ**



**వరంగల్ సిటీ, అక్టోబర్01 (ప్రజాజ్యోతి):**
నగరంలోని ఎంజీఎం ఆసుపత్రి ఎదురుగా గల ఇస్లామియా గ్రౌండ్లో ఓం చండీశ్వరి ఫన్ ఫెయిర్ ఎగ్జిబిషన్ ను మంగళవారం మంత్రి కొండా సురేఖ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నేటి రోజుల్లో నగర ప్రజలు వ్యక్తిగత, వృత్తిపరమైన పనులలో బిజీగా ఉంటూ జీవనం సాగిస్తున్నారు. అటువంటి వారికి మానసిక ఆహ్లాదాన్ని కలిగించడానికి ఫన్ ఫెయిర్ ఎగ్జిబిషన్ ఎంతగానో దోహదపడుతుందని తెలిపారు. వరంగల్ ప్రజలకు మానసిక ఆహ్లాదాన్ని అందించే కార్యక్రమం చేపట్టిన ఎగ్జిబిషన్ నిర్వాహకులను ఈ సందర్భంగా మంత్రి అభినందించారు. అనంతరం ఎగ్జిబిషన్ నిర్వాహకులు ధర్మేందర్ (శ్రీకాంత్) మాట్లాడుతూ వరంగల్ నగర ప్రజలకు ఆనందాన్ని, ఆహ్లాదాన్ని అందించడానికి మొట్టమొదటిసారిగా వరంగల్లో తాజ్ మహల్ మరియు లండన్ ఫారెన్ సిటీ సెట్టింగ్లతో రంజింప చేయడానికి ఎగ్జిబిషన్ ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కావున ప్రజలందరూ దసరా సెలవుల్లో ఎగ్జిబిషన్ ను వీక్షించి విజయవంతం చేయవలసిందిగా కోరారు. కార్యక్రమంలో ఎగ్జిబిషన్ నిర్వాహకులు ఎం వేణు పటేల్, ఎం ధర్మేందర్ (శ్రీకాంత్), అంకిత్ కుమార్ గుప్తా, కొక్కుల సతీష్, రవి, జీ సురేష్, కాంగ్రెస్ నాయకులు గోపాల నవీన్ రాజ్, సిటీ మహిళా కాంగ్రెస్ ప్రెసిడెంట్ నారగోని స్వప్న మురళి గౌడ్, చిట్టిమల్ల రమేష్ బాబు, టిపిసిసి సభ్యులు మీసాల ప్రకాష్, బొల్లు సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# పరిసరాల పరిశుభ్రత అనేది నేరాలను తగ్గిస్తుంది





**–జిల్లా ప్రధాన న్యాయమూర్తి పి. నారాయణ బాబు**
**–న్యాయ అవగాహన ర్యాలీ**

**భూపాలపల్లి టౌన్, ప్రజా జ్యోతి ,అక్టోబర్ 1 :**
పరిసరాలు పరిశుభ్రంగా ఉంటే మానసిక ఆరోగ్యం బాగుంటుందని, మానసిక ఆరోగ్యం బాగుంటే నేరం చేయాలనే ఆలోచన రాదని జిల్లా ప్రధాన న్యాయమూర్తి మరియు న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ గౌరవనీయులు శ్రీ పి. నారాయణ బాబు అన్నారు. స్వచ్ఛత హై సేవ కార్యక్రమాన్ని పురస్కరించుకొని మంగళవారం జిల్లా కోర్టు ప్రాంగణం వద్ద ప్రారంభం అయిన న్యాయ అవగాహన ర్యాలీ అంబేద్కర్ సెంటర్ నుండి తిరిగి జిల్లా ప్రధాన న్యాయస్థానం వరకు సాగింది. న్యాయవాదులు, కోర్టు సిబ్బంది మరియు విద్యార్థులను ఉద్దేశించి జిల్లా ప్రధాన న్యాయమూర్తి ప్రసంగించారు. జడ్జి మాట్లాడుతూ గౌరవ హై కోర్ట్ వారి ఆదేశాల మేరకు కోర్టు ప్రాంగణాల్లో స్వచ్ఛ్ హై సేవా కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. పరిశుభ్రత అనే సేవను అందరూ చేయాలనీ అప్పుడు దేశం మొత్తం శుభ్రంగా తయారవుతుందని అన్నారు. అను నిత్యం మనందరి కోసం శ్రమిస్తున్న పారిశుద్ధ కార్మికులను గౌరవించాలని జడ్జి గారు సూచించారు, పారిశుద్ధ కార్మికులను జిల్లా ప్రధాన న్యాయమూర్తి గారు సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ సివిల్ జడ్జి మరియు న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి గౌరవనీయులు శ్రీ కే. జయరాం రెడ్డి , ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి గౌరవనీయులు శ్రీ ఎన్. రామచంద్రా రావు , అడ్వొకేట్స్ బార్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు శ్రీ కూనూరి సురేష్ కుమార్ , ప్రధాన కార్యదర్శి శ్రీ బల్ల మహేందర్ , పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఏదులాపురం శ్రీనివాస్ , కోర్టు సిబ్బంది, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గాంధీజీ విగ్రహాన్ని శుద్ధి చేసిన గంట రవికుమార్

**వరంగల్ సిటీ, అక్టోబర్ 1 (ప్రజాజ్యోతి):**
వరంగల్ తూర్పు నియోజకవర్గం లోని కాశీబుగ్గలో గల మహాత్మా గాంధీ విగ్రహాన్ని మంగళవారం బిజెపి జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్ నీటితో కడిగి శుభ్రం చేశారు. బిజెపి జాతీయ అధ్యక్షులు జగత్ ప్రకాశ్ నడ్డా ఆదేశాల మేరకు 'సేవా పక్షం', పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ జయంతి, గాంధీ జయంతి సందర్భంగా నిర్వహించాల్సిన వివిధ కార్యక్రమాలలో భాగంగా జాతి పిత మహాత్మా గాంధీ విగ్రహానికి రాష్ట్ర, జిల్లా, డివిజన్ నాయకులతో కలిసి శుద్ధి చేశారు. అనంతరం గంట రవికుమార్ దేశం కోసం నిస్వార్థంగా తమ జీవితాలను త్యాగం చేసిన స్వాతంత్ర సమరయోధులను స్మరించుకొని మహాత్మాగాంధీ విగ్రహాన్ని శుద్ధి చేసి ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో తూర్పు నియోజకవర్గంనకు చెందిన బిజెపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



# డ్రగ్స్ నిర్మూలన కు యువత ముందుకు రావాలి

## -రూరల్ సీఐ సర్వయ్య

**కేసముద్రం ,అక్టోబర్ 1 (ప్రజాజ్యోతి):**

ప్రస్తుత సమాజంలో మాదకద్రవ్యాల నిర్మూలనకు ప్రజలను చైతన్యవంతం చేయడానికి యువత ముందుకు రావాలని మహబూబాబాద్ జిల్లా రూరల్ సీఐ సర్వయ్య పిలుపునిచ్చారు. మంగళవారం కేసముద్రం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జాతీయ మానవ హక్కుల న్యాయ సేవా సంఘం నిర్వహించిన వ్యాసరచన పోటీల విజేతలకు బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై విజేతలకు మెమొంటో. సర్టిఫికెట్లను అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థినులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ సమాజంలో డ్రగ్స్. గంజాయి. మద్యపానం దురాలవాట్లకు యువత ఆకర్షితులై వారి జీవితాలను నాశనం చేసుకోవడమే కాకుండా వారిని నమ్ముకుని జీవిస్తున్న కుటుంబాలకు సమాజంలో చెడ్డ పేరు తీసుకువస్తున్నారని అన్నారు. ప్రతి ఒక్క యువతి యువకులు చదువుతోపాటు సామాజిక సేవా కార్యక్రమాలను అలవాటు చేసుకుని భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల



ప్రిన్సిపల్ అజీజ్ బేగ్,ఎన్ ఎస్ ఎస్ పీవో మధు,స్టేట్ జనరల్ సెక్రెటరీ శ్రీనివాస్ మాచర్ల ,స్టేట్ ఉమెన్స్ సెల్ సభ్యురాలు వాణి,జనరల్ సెక్రెటరీ మడిపెద్ది సంధ్య, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పానుగంటి విష్ణువర్ధన్, కొనకటి మహేందర్ రెడ్డి, సందీప్ రెడ్డి కొనకటి, నరేష్,పొలుసాని విక్రమ్ రావు,విద్యార్థిని విద్యార్థులు కళాశాల అధ్యాపక బృందం పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ నేతలు మంత్రి కొండా సురేఖ కు క్షమాపణలు చెప్పాలి

## -సోషల్ మీడియా ద్వారా కించపరచడం దారుణం

**భీమదేవరపల్లి అక్టోబర్ 1 ప్రజా జ్యోతి :**

మహిళా మంత్రి కొండా సురేఖపై సోషల్ మీడియాలో అసభ్యకరంగా ట్రోల్ చేయడం దారుణమని, అధికారం కోల్పోయినా కూడా బీఆర్ఎస్ నేతలకు బలుపు తగ్గలేదని మండల కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు చిదురాల స్వరూప మండిపడ్డారు. మంగళవారం మండలంలోని ముల్కనూరులో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ బీఆర్ఎస్ నేతలు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. మంత్రి కొండా సురేఖ పై సోషల్ మీడియాలో బీఆర్ఎస్ ప్రతినిధులు అసభ్య పదజాలంతో ట్రోల్ చేయడం రాజకీయ విలువలను దిగదర్చడమేనని ధ్వజమెత్తారు. తామే నీతిమంతులమని తరచూ వ్యాఖ్యానించే కేసీఆర్, కేటీఆర్, కవిత వీటిపై ఏం సమాధానం ఇస్తారని ప్రశ్నించారు. డబ్బులు ఇచ్చి పెంచి పోషించి సోషల్ మీడియా ప్రతినిధులతో రాజ్యాంగ మహిళా మంత్రులను కించపరిచేలా ట్రోల్ చేస్తున్నారని మండిపడ్డారు. ఈ వ్యవహారంపై సభ్య సమాజం సిగ్గు పడుతున్నదని, బీఆర్ఎస్ నేతలు మంత్రి కొండా సురేఖ కాళ్లు మొక్కి చెంపలేసుకుని, ముక్కు భూమికి రాసి బహిరంగ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. సోదర సమానుడు మెదక్ ఎంపీ రఘునందన్ రావుకు మంత్రి నూలు దండ వేస్తే దానిపై కూడా అసభ్యకరంగా ట్రోల్ చేయడం దారుణమని పేర్కొన్నారు. బీఆర్ఎస్ నేతల ఇంట్లో ఆడవాళ్ళ పైన ఇలాంటి ట్రోలింగ్ చేస్తే వారికి ఎలా ఉంటుందని ప్రశ్నించారు. బీఆర్ఎస్ సోషల్ మీడియా ద్వారా ఇకనైనా ట్రోలింగ్ లు ఆపాలని లేకపోతే కఠినంగా



వ్యవహరిస్తామని, చేతులకు బుద్ధి చెప్పాల్సి వస్తుందని హెచ్చరించారు. మంత్రి సురేఖ పై పెట్టిన పోస్టులను కెసిఆర్, కేటీఆర్, హరీష్ రావు ఎందుకు ఖండించడం లేదని నిలదీశారు. అంటే వారే వెనుక ఉండి ఇలా చేయిస్తున్నారనే అనుమానం కలుగుతుందని, దీనికి వారు బహిరంగ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. లేకపోతే ఎక్కడికక్కడ బీఆర్ఎస్ నాయకులను అడ్డుకొని తీరుతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మహిళా నేతలు బొక్కల స్రవంతి, శారద, విజయ రెడ్డి ,మంజుల,కళావతి ,అన్నపూర్ణ ,సత్యమ్మ ,స్వప్న ,సరోజన ,స్వర్ణలత ,విజయ ,శోభ, రమ ,స్నేహలత తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యవంతులు గా ఉండాలంటే తరచుగా రక్తదానం చెయ్యాలి

## వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డా. గోపాల్ రావు

**జనగామ జిల్లా అక్టోబర్ 01( ప్రజా జ్యోతి):-**

ఆరోగ్యంగా ఉండాలని కోరుకునే ప్రతి ఒక్కరూ తరచుగా రక్త దానం చేయడం అలవాటు చేసుకోవాలని జనగామ ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ గోపాలరావు అన్నారు. అక్టోబర్ 1న స్వచ్ఛంద రక్త దాన దినోత్సవం సందర్భంగా జనగామ జిల్లా ఆసుపత్రిలో గల రక్త నిధి కేంద్రంలో ఏర్పాటు చేసిన రక్త దాన శిబిరం ను ఆయన ఈ రోజు ఉదయం ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ గోపాలరావు మాట్లాడుతూ జనగామ రక్తనిధి కేంద్రాన్ని బలోపేతం చేయాలని అందుకు స్థానికంగా ఉండే స్వచ్ఛంద సంస్థలు యువకులు ముందుకు వచ్చి సహకరించాలని కోరారు ఈరోజు రక్తదానం చేసిన దాతలను ఆయన అభినందించారు రక్తదానం చేయడం వల్ల శరీరంలోని శుద్ధి జరిగి ఆరోగ్యవంతంగా ఉంటామని, యువకులలో ఉన్న అపోహలు తొలగించుకోవాలని ఆయన సూచించారు. రెడ్ క్రాస్ కార్యవర్గ సభ్యుడు కృష్ణ జీవన్ బజాజ్, జనగామ ఫీల్డ్ ప్రాపర్టీ కమిటీ జాయింట్ సెక్రటరీ రాజ్ కుమార్ రోడ్రిక్స్ తొలుత రక్త దానం చేసి మొదలైన ఈ రోజు శిబిరంలో వివిధ సంస్థల నుండి దాతలు పాల్గొని 31 యూనిట్ల రక్తదానం చేసినట్లు రక్త నిధి అధికారి డా. పి. కరుణాకర్ రాజు తెలిపారు. రెడ్ క్రాస్, లయన్స్ క్లబ్ ల ప్రతినిధులు, ఐ.ఎం.ఏ., పాస్టర్స్ పాల్గొన్న ఈ శిబరంలో ఇంకా వైద్య కళాశాల వైస్ ప్రిన్సిపాల్ అన్వర్, ఆర్.ఎం. ఓ. లక్ష్మీనారాయణ, నర్సింగ్ సూపరింటెండెంట్ సంగీత, పలు మార్లు రక్తదానం చేసిన పట్టణ ప్రముఖులు మల్లిగారి రాజు తదితరులు రక్తదానం చేశారు. రెడ్ క్రాస్ జనగామ సొసైటీ చైర్మన్ డా. డి. లవకుమార్ రెడ్డి మాట్లాడుతూ ప్రతినెలా రెడ్ క్రాస్ పక్షాన ఒకరోజు రక్తదాన శిబిరం ఏర్పాటు చేస్తారని యువకులు ముందుకు వచ్చి రక్తదానం చేయడం అలవాటు చేసుకోవాలని కోరారు, అలాగే సేవాభిలాషగల ప్రతి ఒక్కరూ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ లో సభ్యులు గా చేరాలని ఆహ్వానం పలికారు. ఇంకా ఈ కార్యక్రమంలో లయన్స్ ఇంటర్నేషనల్ పూర్వ జిల్లా గవర్నర్ కన్న పరశురాములు, లయన్స్ క్లబ్ జనగామ అధ్యక్షుడు వై. సంజీవరెడ్డి, ఆర్యవైశ్య మహాసభ జనగామ జిల్లా అధ్యక్షుడు జి. ప్రమోద్ కుమార్ గుప్త, పాస్టర్స్ సామ్యూల్ కరుణాకర్, రవి కుమార్, రెవరెండ్ సీహెచ్ ప్రభాకర్, వైద్య ప్రముఖులు డా. ప్రభాకర్, డా ఎల్ అశోక్ కుమార్, డా. మోర్తాల దివ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాలలో స్వచ్ఛత హీ సేవ కార్యక్రమం.

## ముఖ్యఅతిథిగా హాజరైన ఇన్చార్జి ప్రిన్సిపాల్ బాలు నాయక్.




**భూపాలపల్లి టౌన్, ప్రజా జ్యోతి ,అక్టోబర్ 1 :**

భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మేరా యువభారత్ జిల్లా యువజన అధికారి చింతల అన్వేష్ ఆదేశాల మేరకు మంగళవారం రోజున సత్యత ఈ సేవ కార్యక్రమం నిర్వహించగా, ముఖ్యఅతిథిగా ఇన్చార్జి ప్రిన్సిపాల్ బాలు నాయక్ హాజరై మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం అలవర్చుకోవాలని తెలిపారు. అనంతరం కళాశాలలో వేరుకపోయిన చెత్తా, అనవసరపు మొక్కలను తీసివేసి పరిసరాలను శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో మేరా యువభారత్ వాలింటర్లు గాలి బిక్షపతి, వెల్దండ సురేష్ మరియు అధ్యాపకులు అనిల్, రాజు, సమ్మయ్య, దేవేందర్, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

# కట్ర్యాల జడ్పీ హెచ్ఎస్ పాఠశాల లో బతుకమ్మ సంబరాలు



**వర్ధన్నపేట అక్టోబర్ 01 (ప్రజా జ్యోతి):**

వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం కట్ర్యాల జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలలో బతుకమ్మ సంబరాలు ప్రారంభించారు.పాఠశాలలకు సెలవు ప్రకటించడంతో ముందస్తుగా బతుకమ్మ పండుగలో భాగంగా మొదటి రోజు ఎంగిలిపూల బతుకమ్మ ను బాలికలందరూ రంగురంగుల పూలతో పేర్చి ఆటపాటలతో సందడి చేసారు.ఈ కార్యక్రమంలోపాఠశాల హెచ్ఎంఉపాధ్యాయిని,ఉపాధ్యాయులందరూ పాల్గొని తెలంగాణ సంస్కృతికి అద్దంపట్టే బతుకమ్మ పండుగ గూర్చి తెలియజేశారు.

# ఆల్ ఇండియా కిసాన్ మహాసభ ఏఐకేఎం జిల్లాకన్వీనర్ గాపులి రమణారెడ్డి

**టేకుమట్ల అక్టోబర్ 01 ప్రజాజ్యోతి న్యూస్ :**

రైతుల సమస్యల పరిష్కారం కోసం సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ జిల్లాకార్యదర్శి మారపేల్లి మల్లేష్.ఏఐకేఎం రైతు సంఘం భూపాలపల్లి జయశంకర్ జిల్లా కన్వీనర్ గా పులి రమణారెడ్డిని ఏకగ్రీవంగా ప్రకటించారు. అనంతరంపులి రమణారెడ్డి మాట్లాడుతూనాపై నమ్మకంతో నన్ను నియమించిన మల్లేష్ కువిప్లవ అభినందనలు తెలియజేశారు.జిల్లా రైతన్నసమస్యల కోసం కేంద్ర రాష్ట్రప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా పోరాటంచేస్తానని అన్నారు. పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కసరవేణుకుమార్, చంద్రగిరిశంకర్ పాల్గొన్నారు.

# అక్టోబర్ 3న గార్లకు రానున్న ఎంపి

## -రాజీవ్ గాంధీ విగ్రహావిష్కరణ కొరకు విచ్చేయుచున్న ఎంపి బలరాం నాయక్

**గార్ల,అక్టోబర్ 1(ప్రజా జ్యోతి) :**

మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు మాజీ కేంద్ర మంత్రివర్యులు పోరిక బలరాం నాయక్ ఈ నెల 3వ తారీకున గార్ల మండలం కు విచ్చేయుచున్నారు గార్ల మండలంలో జరుగు వివిధ కార్యక్రమాలలో భాగంగా తిర్లాపురంలో జరుగు రాజీవ్ గాంధీ విగ్రహావిష్కరణ మరియు గ్వార్ బాయ్ మాత్రో వ్యవస్థాపక అధ్యక్షుడు జర్పుల లచ్చిరాం ఆధ్వర్యంలో జరుగు ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొననున్నారు. కావున గార్ల మండలం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అనుబంధ సంఘాల నాయకులు మహిళా నాయకులు కాంగ్రెస్ పార్టీ సైనికులైన పార్టీ కార్యకర్తలు సకాలంలో హాజరై ఎంపీ పర్యటనను విజయవంతం చేయాలని గార్ల మండలం కాంగ్రెస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షులు తాళ్లపల్లి కృష్ణ గౌడ్, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు రావు వెంకట్రామయ్య, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు గుండా వెంకట్ రెడ్డి,జాతీయ శ్రీ శక్తి అవార్డు గ్రహీత శ్రీమతి సంసద్ బేగం కోరారు.3 వ తారీకు ఉదయం 11 గంటలకు గార్ల మండల కేంద్రానికి చేరుకుని అనంతరం తిర్లాపురంలో జరుగు విగ్రహావిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్ననున్నారు, ఈ సమావేశంలో గార్ల మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కొణతం సత్యనారాయణ రెడ్డి ,జర్పుల పృథ్వీరాజ్ నాయక్, దీకొండ రాము, హతీ రామ్ నాయక్, మాజీ సర్పంచ్ బాదావత్ రవి,తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా బతుకమ్మ పండుగ వేడుకలు

## -ప్రకృతిని ఆరాధించే పండుగ 'బతుకమ్మ'



**గార్ల,అక్టోబర్ 1(ప్రజా జ్యోతి) :**

తెలంగాణలో బతుకమ్మ పండుగ ప్రకృతిని ఆరాధించే పెద్ద పండుగ స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి.రాజు తెలిపారు. మంగళ వారం గార్ల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థినులు బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రిన్సిపాల్ డాక్టర్ డి రాజు హాజరై మాట్లాడుతూ.. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయానికి బతుకమ్మ పండుగ ప్రతీకని కొనియాడారు.పుష్పాలు బాగా వికసించే కాలంలో జలవనరులు సమృద్ధిగా పొంగి పొర్లే సమయంలో బతుకమ్మ పండుగ వస్తుందన్నారు. భూమి, జలంతో మానవ అనుబంధాన్ని గొప్ప సంబురంగా బతుమ్మ పండుగ జరుపుకొంటారని వివరించారు.డిగ్రీ కళాశాలలో బతుకమ్మ సంబరాలు కన్నుల పండువగా జరిగాయి. అధ్యాపకులు డాక్టర్ చార్లీ మాట్లాడుతూ విద్యార్థినులు బతుకమ్మలు తీసుకువచ్చి, సంప్రదాయం ఉట్టి పడేలా పాటలతో బతుకమ్మ ఆడారు. తెలంగాణ సంస్కృతికి ప్రతీక బతుకమ్మ అన్నారు. ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా పూల పండుగ నిర్వహించడం మన గొప్పదనం అన్నారు. అనాదిగా వస్తున్న సంస్కృతిని పరిరక్షించుకుని భవిష్యత్ తరాలకుఅందజేయాలన్నారు.బతుకమ్మసంబురాల్లోబొడ్డెమ్మ(దుర్గాదేవి) ను బతుకమ్మతోపాటు తయారు చేసి ఆటపాటల అనంతరం నిమజ్జనం చేస్తారని తెలిపారు. ఉత్సవాలు నిర్వహించిన విద్యార్థినులను కళాశాల ప్రిన్సిపాల్ మరియు అధ్యాపక సిబ్బంది అభినందించారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు నాగుర్, డాక్టర్ యం.రాం మోహన్ రావు,డాక్టర్ హాదాసా రాణి, డాక్టర్ చార్లి ,సుందరయ్య రాజేష్ ,చందు బోధనేతర సిబ్బంది అరుణ్, రషిద్,హరికృష్ణ, విద్యార్థులు పాల్గొన్నారు.

# వాగ్దేవి పాఠశాలలో బతుకమ్మ సంబరాలు

**ఇనుగుర్తి అక్టోబర్ 01(ప్రజా జ్యోతి):**



భారతీయ సంస్కృతి సంప్రదాయాలను ప్రతి పండుగల వెనుక ఉన్న నీగూడ తత్వలను నేటితరం పిల్లలకు తెలియజేయడానికి ఈ విద్యా సంవత్సరంలో అనేక ఫ్రీ ఫెస్టివల్స్ కార్యక్రమాలు చేపట్టడం జరిగింది.అందులో భాగంగా వాగ్దేవి స్కూల్ లో బతుకమ్మ ఫ్రీ ఫెస్టివల్ కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఈ సందర్బంగా పాఠశాల కరస్పాండెంట్ చిన్నాల కట్టయ్య మాట్లాడుతూ ఎంతో ప్రసక్తి పొందినటువంటి బతుకమ్మ పండుగ గొప్పతనాన్ని బతుకమ్మ లో అనేక రకాలైన పువ్వులు ఆయుర్వేదిక్ పరంగా ఎలా ఉపయోగ పడుతాయో తెలియజేయడం జరిగింది.బతుకమ్మను చెరువులో వేయడం వల్ల నీరు కూడా శుభ్రపడతాయని మన భారతీయ సాంప్రదాయాలను నేటి తరం పిల్లలకు తెలియజేయడానికి బతుకమ్మ ఫ్రీ ఫెస్టివల్ కార్యక్రమాన్ని మా పాఠశాల లో నిర్వహించడం జరిగిందని తెలియజేశారు.పిల్లలందరూ ఆనందోత్సవాల మధ్య సాంప్రదాయ బద్ధమైన వేషధారణతో ముస్తాబై రంగురంగు పుష్పాలతో బతుకమ్మ లను పేర్చి బతుకమ్మ పాటలు పాడుతూ ఉత్సాహంగా పండుగను జరుపుకోవడం జరిగింది.ఉత్తమ్మంగా బతుకమ్మలను అలంకరించిన విద్యార్థులకు ప్రథమ,ద్వితీయ బహుమతులు పాఠశాల కరస్పాండెంట్ అందజేశారు.ఈ కార్యక్రమం లో కరస్పాండెంట్ చిన్నాలకట్టయ్య,శిరీష,సైనజ్,అప్సర,నవ్య మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు

# బతుకమ్మ ముందస్తు వేడుకలు



**కేసముద్రం ,అక్టోబర్ 01 (ప్రజాజ్యోతి ):**

మండలంలోని శ్రీ వివేకవర్ధిని హైస్కూల్ లో మంగళవారం బతుకమ్మ ముందస్తు వేడుకలను ఘనంగా నిర్వహించారు. రోజు స్కూల్ యూనిఫామ్ తో పాఠశాలకు వచ్చే విద్యార్థులు తెలుగు సాంప్రదాయ దుస్తులను ధరించి, రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి పాఠశాలకు రావడం జరిగింది. బతుకమ్మలను మధ్య ఉంచి విద్యార్థులు వాటి చుట్టూ తిరుగుతూ చప్పట్లు కొడుతూ బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో బంగారు బతుకమ్మ ఉయ్యాలో అని గొంతు ఎత్తి ఒకరు పాడగా, మిగతావారు ఆ పాటను అనుసరించి పాడారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ చిర్ర యాకాంతం గౌడ్ మాట్లాడుతూ ఎవరైనా భగవంతుడిని పువ్వులతో



పూజిస్తారని కానీ పువ్వులనే పూజించే పండుగ బతుకమ్మ అన్నారు. తొమ్మిది రోజులపాటు జరిగే ఈ బతుకమ్మ వేడుకలలో రోజుకు ఒక పేరుతో బతుకమ్మలను పేరుస్తారన్నారు. అనంతరం విద్యార్థులు గ్రామంలోని వీధుల గుండా కోలాటాలు వేస్తూ బతుకమ్మలతో ర్యాలీ తీయడం ఎంతగానో ఆకట్టుకున్నది. చివరగా రావణాసురుని ప్రతిమను ఏర్పాటు చేసి దహనం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ చిర్ర నరేష్, గడ్డమీది నవీన్ కుమార్, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# దేవాలయాల జోలికి వస్తే ఊరుకునేది లేదు..

## -వరంగల్ జిల్లా బిజెపి అధ్యక్షులు గంట రవికుమార్
## -వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు చేసిన వివాదాస్పద వ్యాఖ్యలను ఖండించిన గంట రవికుమార్

**వరంగల్,అక్టోబర్ 01(ప్రజాజ్యోతి):**



ఉనికి కోసమే వర్ధనపేట ఎమ్మెల్యే నాగరాజు వివాదాస్పద వ్యాఖ్యలు చేస్తున్నాడని,పోలీస్ ఆఫీసర్ గా చేసిన,ఎమ్మెల్యేగా గెలిచిన ప్రజలు కానీ సమాజం,గుర్తించక పోవడంతోనె,ఐడెంటి క్రైసిస్ లో భాగంగా ఇలాంటి అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నాడని గంట రవికుమార్ ఎమ్మెల్యే పై ధ్వజమెత్తారు.కాంగ్రెస్లో కొంతమంది రాజకీయ నాయకులు వివాదాస్పద వ్యాఖ్యలు చేసి చర్చల్లోకి వచ్చి టీవీలలో పేపర్లో కనిపించడం ఒక సాంప్రదాయంగా మార్చుకున్నారన్నారు.వీళ్ళందరూ హిందూ సమాజం పైన హిందూ దేవి దేవతల పైన హిందూ దేవాలయాల పైన ఇలాంటి వివాదాస్పద వ్యాఖ్యలు చేయడం పరిపాటిగా మారింది.గుడి గురించి మాట్లాడిన ఎమ్మెల్యే నాగరాజు చర్చి మసీదు మదర్సాల గురించి మాట్లాడే దమ్ముందా.భారతదేశ ప్రాచీన ఆత్మ దేవాలయం.భారతదేశంలో జ్ఞానబోధ ప్రారంభమైంది గుడి నుండి బడులు లేని కాలంలో కూడా భారతదేశంలో విద్యను గుడి కేంద్రంగానే నేర్పించేవారు.గురుకుల విధానం ప్రారంభమైంది గుడి నుండి దేవాలయమైన దేవుడైన ఈ దేశ ప్రజలకు ఓ నమ్మకం.ఆ నమ్మకాన్ని తప్పుపట్టడం అవివేకం.ఒక శాసన సభ్యుడిగా రాజ్యాంగం మీద ప్రమాణం చేసిన వ్యక్తి కెఆర్ నాగరాజు ఇలా ఒక మతంపై అనుచిత వ్యాఖ్యలు చేయడం సరైన పద్ధతి కాదని,ప్రతి హాస్పిటల్ ముందు ఒక గుడి ఉంటుంది.అంతరిక్షంలో జరిగే పరిశోధనలకు నిలయమైన ఇస్రో శాస్త్రవేత్తలు సైతం రాకెట్ ప్రయోగానికి ఉపగ్రహ ప్రయోగానికి ముందు దేవుడి ముందు పూజలు చేస్తారు.అంబేద్కర్ సైతం బుద్ధ ఆలయంలోనే తన జ్ఞానాన్ని ఇతరులకు పంచాడు.భారతదేశంలో శాస్త్ర వైజ్ఞానిక పరిశోధనలు అన్నీ గుడి కేంద్రంగానే ప్రారంభమయ్యాయి.ఈ కనీస పరిజ్ఞానం లేకుండానే చట్టసభల్లోకి వెళ్లడం దురదృష్టకరం.హిందూ దేవి,దేవతల జోలికి వస్తే ఊరుకునే ప్రసక్తే లేదు.దళిత వాదం ముసుగులో హిందుత్వంపై దాడి చేస్తామంటే చూస్తూ ఊరుకోం హిందూ దళిత సంఘాలు కూడా నీ వైఖరిని దుయ్యబడుతున్నారు.ఎస్సీ వర్గీకరణను కూడా తప్పు పట్టిన ఘనుడు.దళితుల్లో నిన్న వర్గాలకు చెందిన అట్టడుగు వర్గాల వారిని కూడా అభివృద్ధిలోకి తీసుకురావాలని,ఏ బి సి డి వర్గీకరణ చేపట్టాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.సుప్రీంకోర్టు తీర్పును సైతం వ్యతిరేకించడం ఎమ్మెల్యే నాగరాజు మానసిక స్థితిని తెలియజేస్తుంది.సుప్రీంకోర్టు తీర్పును సైతం గౌరవించాలని ఇంగిత జ్ఞానం లేని వ్యక్తి ప్రజాప్రతినిధి కావడం దురదృష్టకరమని బేషరతుగా క్షమాపణ చెప్పకపోతే తీవ్రపరిమాణలు వుంటాయని బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ హెచ్చరించారు.

# సద్దుల బతుకమ్మ, దసరా ఉత్సవాలకు విస్తృత ఏర్పాట్లు చేయండి





**- రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయ శాఖామాత్యులు కొండ సురేఖ**

**- నగర మేయర్, జిల్లా కలెక్టర్, సిపి లతో కలసి సంబంధిత అధికారులతో ఏర్పాట్లపై సమీక్షించిన మంత్రి**

**వరంగల్ సిటీ, అక్టోబర్ 1 (ప్రజాజ్యోతి):**

బతుకమ్మ, దసరా పండుగ ఉత్సవాల్లో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా విస్తృత ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయ శాఖామాత్యులు కొండా సురేఖ అధికారులను ఆదేశించారు. మంగళవారం కరిమాబాద్ దసరా ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో జిల్లాకలెక్టర్ డాక్టర్ సత్య శారదా అధ్యక్షతన జిల్లా యంత్రాంగం, జిడబ్ల్యూ ఎంసీ సంయుక్త ఆధ్వర్యంలో కరీమాబాద్ రంగలీల మైదానం(ఉర్సు గుట్ట) లో సద్దుల బతుకమ్మ, దసరా పర్వదినం సందర్భంగా నిర్వహించిన సమావేశానికి మంత్రి కొండా సురేఖ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. నగర మేయర్ గుండు సుధారాణి, నగర పోలీసు కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, జిల్లా కలెక్టర్ డా సత్య శారద, బల్దియా కమీషనర్ డా.అశ్విని తానాజీ వాకడే లతో కలసి సమీక్షించి సమర్ధ నిర్వహణకు సంబంధిత శాఖల అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలంగాణ ఆడపడుచులు ఎంతో భక్తి శ్రద్ధలతో తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలు ప్రతిబింబించే విధంగా బతుకమ్మ జరుపుకుంటామని వారి సౌకర్యార్థం అవసరమగు ఏర్పాట్లు చేయాలన్నారు. బతుకమ్మ జరుపుకునే అన్ని ప్రాంతాల వద్ద మైదానం చదును, రహదారిపై గుంతలు పూడ్చాలని, డస్టింగ్, లైటింగ్, మంచినీటి సౌకర్యం తదితర మౌలిక సదుపాయాలతో పాటు చెరువులలో గుర్రెపు డెక్క తొలగించాలని, ఆయా పనులు వేగవంతంగా చేపట్టి బుధవారం నాటికి పూర్తి చేయాలన్నారు. బతుకమ్మ ఆట స్థలాల వద్ద ప్రతిరోజు శుభ్రం చేయాలని మునిసిపల్ అధికారులను సూచించారు. దసరా పర్వదినం సందర్భంగా రంగలిలా మైదానంలో అంగరంగ వైభవంగా జరుపుకొనే వేడుకలకు దసరా కమిటీ కోరిన విధంగా అన్ని సౌకర్యాలు కల్పించాలని అన్నారు.తగినంత లైటింగ్ పారిశుద్ధ్యం మంచినీటి సౌకర్యం, సీటింగ్, ట్రాఫిక్ నియంత్రణ, మహిళ పురుషుల పోలీసులతో పటిష్ట పోలీసు బందోబస్తు, సిసి కెమెరాల ఏర్పాటు, నిరంతర విద్యుత్ సరఫరా, నగరం నలుమూలల నుండి ప్రజలు వచ్చేలా టిఎస్ఆర్టిసి ద్వారా బస్సుల ఏర్పాటు, పార్కింగ్, వైద్య ఆరోగ్యశాఖ ద్వారా వైద్య అంబులెన్స్ లు, అగ్నిమాపక యంత్రం ఏర్పాటు, ఆయా చెరువుల వద్ద గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచాలన్నారు. తెలంగాణ సంప్రదాయం, సాంస్కృతి ప్రతిబింబించే విధంగా సాంస్కృతిక కార్యక్రమలు ఏర్పాటు చేయాలన్నారు. ప్రధాన అంతర్గత రహదారులలో గుంతలను పూడ్చాలన్నారు. ఏలాంటి నిర్లక్ష్యానికి తావు లేకుండా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో అంకిత భావంతో ఏర్పాట్లు చేయాలని మంత్రి కోరారు. నగర మేయర్ గుండు సుధారాణి మాట్లాడుతూ అనుభవజ్ఞులైన అన్ని విభాగాల అధికారుల సహకారంతో పండుగల ఏర్పాట్లను విజయవంతం చేయాలని బల్దియా కమిషనర్ ఆయా విభాగాలతో ఇప్పటికే సమావేశాలు ఏర్పాటు చేసి విజయవంతం చేయడానికి తగు సూచనలు చేయడం జరిగిందని తెలిపారు. లైటింగ్, డస్టింగ్, బల్దియా వ్యాప్తంగా ఉన్న అన్ని చెరువుల్లో గుర్రపు డేక్క తొలగింపు, గతంలో మాదిరిగా ఆలయాలకు లైటింగ్ ఏర్పాట్లు చేయడంతో పాటు సద్దుల బతుకమ్మ పండుగ వరకు చెరువుల్లో గుర్రపు డెక్క సకాలంలో తొలగింపుతో పాటు ప్రణాళిక ప్రకారం అన్ని ఏర్పాట్లు పూర్తి చేయుటకు జీడబ్ల్యూఎంసి ముందుకు వెళుతున్నదని అన్నారు. మంత్రివర్యుల సూచన మేరకు బల్దియా తరపున చేపట్టవలసిన కార్యక్రమాలను సమీక్షించుకొని ఏమైనా అసంపూర్తిగా మిగిలియున్న పనులు ఉంటే కమీషనర్ పూర్తిచేసేలా చర్యలు తీసుకుంటారని బల్దియా తరఫున అదనపు ఏర్పాట్లు చేయడానికి తాము సిద్ధంగా ఉన్నామని నగర పరిధిలోని చెరువుల వద్ద చేయాల్సిన ఏర్పాట్ల గురించి కమిషనర్ క్షేత్రస్థాయిలో పర్యటించి వేగవంతంగా పూర్తి చేయుటకు అధికారులకు సూచనలు చేశారని ఈ సందర్భంగా మేయర్ తెలిపారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ సద్దుల బతుకమ్మ దసరా నిర్వహించుకొనుటకు శాఖల అధికారులను ఆదేశించడం జరిగిందన్నారు. బల్దియా సంబంధిత శాఖల అధికారులతో ఆయా పనులు త్వరితంగా పూర్తి అయ్యేలా చర్యలు తీసుకుంటామన్నారు. నగర పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా మాట్లాడుతూ వేడుకలు ప్రశాంతంగా నిర్వహించుటకు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయడంతో పాటు భారీ వాహనాలు ప్రధాన రహదారిపై రాకుండా మళ్లించడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో కార్పొరేటర్లు మరుపల్ల రవి, పల్లం పద్మ రవి, డిసిపి సలీమా, అదనపు కలెక్టర్ సంధ్యా రాణి, అదనపు కమిషనర్ రాజేందర్ రెడ్డి, పోలీస్, ఇరిగేషన్ ఎన్పీడీసీఎల్, ఫైర్, మెడికల్ అండ్ హెల్త్, తదితర శాఖల అధికారులు, కరీమాబాద్ దసరా ఉత్సవ కమిటీ అధ్యక్షుడు నాగపూరి సంజయ్, మెడిది మధుసూదన్,సందీప్ రంగశాయిపేట దసరా ఉత్సవ కమిటీ అధ్యక్షుడు గుండు పూర్ణ చందర్, రాంమూర్తి, కరుణాకర్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యత ప్రమాణాలు పాటించని కాంట్రాక్టర్

**-కాంట్రాక్టర్ పై కలెక్టర్కు ఫిర్యాదు**

**వర్ధన్నపేట అక్టోబర్ 01 (ప్రజా జ్యోతి):**

వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం రామవరం గ్రామంలో గతంలో డాంబర్ రోడ్డు 12. ఫీట్లు ఉండేది. దానిపై సిసి రోడ్డు 18 ఫీట్లు శాంక్షన్ అయింది. డాంబర్ రోడ్డు కింద ఉన్న కంకర ను అటు 3 ఫీట్లు. ఇటు 3 ఫీట్లు ఆరించుల మందం, పాత కంకరను డోజర్ తో నెట్టించి కాంట్రాక్టర్ చేతులు దులుపుకునే ప్రయత్నం చేస్తున్నాడని గ్రామ ప్రజలు ఆరోపించారు. ఇట్టి విషయంపై రోడ్డు ఇంజనీరింగ్ పరిశీలన చేసిన తర్వాత పనులు చేపట్టాలని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాంట్రాక్టర్ మాత్రం నేను చెప్పిందే శాసనం. అనే విధంగా ఉన్నాడు. ప్రజలు అడిగిన పెడచెవిన పెడుతూ నాణ్యత లేని రోడ్డు వేయడానికి చూస్తున్నారు. నాణ్యత ప్రమాణాలు పాటించకపోవడంతో రోడ్డు ఎక్కువ రోజులు ఉండదని అందువల్ల కాంట్రాక్టర్ పై అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలి . పాత కంకర ను పై, పైన పోసి టిప్పర్లతో హడావిడిగా తొందరగా పనులు చేస్తున్నారు. వెంటనే దీనిపై రోడ్డు కాంట్రాక్టర్ పై అధికారులు స్పందించి నాణ్యమైన రోడ్డును రామవరం గ్రామానికి అందించాలని, రోడ్డు విషయము పై కాంట్రాక్టర్ సూపర్వైజర్ వివరణ ఇలా ఉంది, గవర్నమెంట్ ప్రకారం 3 ఇంచుల కంకర పోసి రోడ్ వేస్తా అని ,నాకు పై అధికారులు ఎలా చెప్తే నేను అలాగే చేస్తా అని తెలపడం జరిగింది అని అన్నారు.

# అంబేద్కర్ యువజన సంఘాల మండల గ్రామ కమిటీలు రద్దు

**- జిల్లా అధ్యక్షుడు నక్క బిక్షపతి**

**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజా జ్యోతి):**

తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం ములుగు జిల్లాలోని అన్ని మండల కమిటీలు,గ్రామ కమిటీలు రద్దు చేస్తున్నట్లు జిల్లా అధ్యక్షుడు నక్క బిక్షపతి పత్రిక ప్రకటన ద్వారా తెలియజేశారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆలోచన విధానాలను ముందుకు తీసుకుపోయే విధంగా నూతన కమిటీలపై రానున్న రోజుల్లో నిర్ణయం తీసుకుంటామని అప్పటి వరకు ఎలాంటి కమిటీలు లేవని ఆయన అన్నారు. త్వరలో మండల గ్రామ కమిటీలు బలోపేతం చేసుకొనుట కొరకు సంఘ నాయకులు అందరూ ముందుకురావాలని ఆయన పిలుపునిచ్చారు.

# ఘనంగా బతుకమ్మ వేడుకలు



**కేసముద్రం ,అక్టోబర్ 01 (ప్రజాజ్యోతి):**

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కేసముద్రం స్టేషన్ లో బతుకమ్మ వేడుకలను చాలా ఘనంగా నిర్వహించడం జరిగింది. పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు గంగుల శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రపంచంలో పూలను పూజించే సంప్రదాయం ఎక్కడా లేదని అలాంటి సంప్రదాయం మన తెలంగాణలో ఉందని, తొమ్మిది రోజులపాటు పూలను బతుకమ్మలుగా పేర్చి ఆడబిడ్డ లందరు ఆనందోత్సాహాలతో జరుపుకునేటువంటి పండగ బతుకమ్మ పండగని పేర్కొనడం జరిగింది. ఇది తెలంగాణలో అతిపెద్ద పండగని, గతంలో తెలంగాణ వరకే పరిమితమైనటువంటి పండగ ఇప్పుడు ప్రపంచం మొత్తంగా కూడా నిర్వహించుకుంటుందని, ఇలాంటి సాంప్రదాయాన్ని తెలిపేటువంటి పండగలు పాఠశాలలో కూడా నిర్వహించాల్సినటువంటి అవసరం ఉందని అన్నారు. ఈ సందర్భంగా పిల్లలందరూ బతుకమ్మలను పేర్చి బతుకమ్మ పాటలు పాడుతూ నృత్యాలు చేస్తూ అందరినీ అలరించడం జరిగింది. ఇంకా ఈ వేడుకలలో ఉపాధ్యాయులు పి నరసింహారెడ్డి, కుమారస్వామి, కృష్ణవేణి, మధు, యాదగిరి, మదన్మోహన్, శ్రీనివాసులు, సదయ్య, లక్ష్మి కుమారి,భద్ర సింగ్, శ్రీవిద్య, నాగయ్య నిజాంమియా, శ్రీనివాస్, రాజేందర్, జ్యోతి సత్యనారాయణ, వెంకటయ్య, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

# బతుకమ్మ సంబరాలు

**శాయంపేట అక్టోబర్ 1 ప్రజాజ్యోతి :**

మండలంలోని వివేకానంద పాఠశాల లో మంగళవారం ముందస్తు బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించుకున్నారు. విద్యార్థులు రకరకాల పూలతో బతుకమ్మలను అలంకరించి ఆటపాటలతో బతుకమ్మ వేడుకలను పాఠశాల ఆవరణలో నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు హనుమకొండ కుమారస్వామి బతుకమ్మ పండుగ విశిష్టత గురించి విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు మౌనిక, మమత, రమాదేవి, సుజాత ,శ్రీలత, ఉష, కావ్య, తిరుపతి, మరియు బోధ నేతర సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

# రంగశాయిపేట రావణ వధకు తగిన ఏర్పాట్లు చేయండి

**- దసరా ఉత్సవ సమితి అధ్యక్షుడు గుండు పూర్ణచందర్**

**- మంత్రి కొండా సురేఖకు వినతి పత్రం అందజేసిన ఉత్సవ సమితి సభ్యులు**



**వరంగల్ సిటీ, అక్టోబర్ 1 (ప్రజాజ్యోతి):**
వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని రంగశాయిపేట మహంకాళి గుడి మైదానంలో అక్టోబర్ 12వ తేదీ విజయదశమి పండుగ రోజున ఘనంగా నిర్వహించే రావణవద కార్యక్రమానికి ప్రభుత్వపరంగా వివిధ శాఖల వారీగా తగిన ఏర్పాట్లు చేయించాలని రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖను కలిసి రంగశాయిపేట దసరా ఉత్సవ సమితి బాధ్యులు కోరారు. మంగళవారం ఉర్సు గుట్ట రంగలీల మైదానంలో నిర్వహించిన సమీక్షా సమావేశంలో మంత్రి కొండ సురేఖ, మేయర్ గుండు సుధారాణి, కలెక్టర్ డాక్టర్ సత్య శారద దేవి, పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, కార్పొరేషన్ కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే లను రంగశాయిపేట దసరా ఉత్సవ సమితి ప్రతినిధులు వినతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా రంగశాయిపేట దసరా ఉత్సవ సమితి అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గుండు పూర్ణచందర్, దామెరకొండ కరుణాకర్ లు మాట్లాడుతూ మహంకాళి గుడి ఆవరణలో గత 40 సంవత్సరములుగా ఈ రావణ వధ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని, అందులో భాగంగానే అక్టోబర్ 12వ తేదీ విజయదశమి పండుగ రోజున పెద్ద ఎత్తున రావణవధ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. ముఖ్యంగా గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ద్వారా ఫ్లడ్ లైట్లు, సీరియల్ లైట్లు, సౌండ్ సిస్టం, మైకులు, స్వాగత బోర్డులు, ఎల్ఈడి స్క్రీన్లు ఏర్పాటు చేయాలని అదేవిధంగా ఆర్ అండ్ బి డిపార్ట్మెంట్ ద్వారా భారీకేడింగ్, డిపిఆర్ఓ ద్వారా సాంస్కృతిక ఆర్కెస్ట్రా కార్యక్రమాలను, ఫైర్ డిపార్ట్మెంట్ ద్వారా ఫైర్ ఇంజన్ ను, పోలీస్ డిపార్ట్మెంట్ ద్వారా తగినంత పోలీసు బందోబస్తును మెడికల్ డిపార్ట్మెంట్ ద్వారా అంబులెన్స్ తదితర ఏర్పాట్లు చేయాలని మంత్రి కొండ సురేఖ మరియు మేయర్ గుండు సుధారాణి ఇతర అధికారులందరికి వినతి పత్రాలు అందించామని తెలిపారు. వెంటనే స్పందించిన మంత్రి సురేఖ వివిధ శాఖల వారీగా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించినారు. ఈ సమావేశంలో రంగశాయిపేట దసరా ఉత్సవ సమితి ప్రతినిధులు ముత్తినేని రామమూర్తి, కొక్కొండ భాస్కర్, పరికిపండ్ల రాజేశ్వర్ రావు, కత్తెరపల్లి వేణు తదితరులు పాల్గొన్నారు.

# పరిసరాలు పరిశుభ్రత తో ఆరోగ్యం



**టేకుమట్లఅక్టోబర్ 01 ప్రజాజ్యోతిన్యూస్ :**
పరిసరాలు పరిశుభ్రంగా ఉన్నప్పుడే ప్రజల ఆరోగ్యాలు బాగుంటాయని జిల్లా న్యాయ సేవాధికార సంస్థటేకుమట్ల మండల పారలీగల్ వాలంటర్ అంబాల రమేష్,టేకుమట్ల గ్రామపంచాయతీ కార్యదర్శి అడగానిసాంబశివుడు అన్నారు.స్వచ్ఛతా హి సేవా కార్యక్రమంలో భాగంగావారు టేకుమట్లమండల కేంద్రంలోనిపలు కాలనీలోఉన్న చెత్తాచెదారాన్ని గ్రామ పంచాయతీ సిబ్బందితో కలిసి తొలగించారు. అనంతరం వారు మాట్లాడుతూ వ్యక్తిగత శుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత ఎంతోముఖ్యమని పల్లెలుదేశానికి పట్టుకొమ్మలు అని అన్నారు. పరిశుభ్రత మన ఇంటి నుండే మొదలుకావాలని తద్వారా దేశంమొత్తం పరిశుభ్రంగా అవుతుందని అందుకు ప్రతిఒక్కపౌరుడుకృషి చేయాలనివారు కోరారు. ఈకార్యక్రమంలో గ్రామ పంచాయతీ సిబ్బంది మేకల అశోక్, ఎరవెల్లి రమణయ్య, కొంగ్ర సంజీవయ్య, నిమ్మల బాలయ్య, గ్రామస్తులు తుమ్మల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# జంపన్న చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 70 మంది నిరుపేదలకు కంటి ఆపరేషన్లు



**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజా జ్యోతి):**
జంపన్న చారిటబుల్ ట్రస్ట్ ఇప్పుడు పేదలకు వరంగా మారింది.జంపన్న ట్రస్ట్ ప్రారంభించిన అతికొద్ది కాలంలోనే ప్రజల్లో మంచి ఆదరణ పొందుతుంది. నిరుపేదలకు తన వంతు సహకారం అందించాలన్నదే లక్ష్యంగా జంపన్న చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ భూక్య జంపన్న కంటిచూపు సమస్యలతో బాధపడుతున్న వృద్ధులకు ఒక పెద్ద కొడుకుల ఆలోచన చేసి హైదరాబాద్ శంకరం కంటి హాస్పిటల్ సిబ్బందితో ములుగు జిల్లా లోని తన ఆఫీసులో కంటి సమస్యలు ఉన్న వృద్ధులకు కొరకు ఆదివారం మెగా కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేశారు.300 మందికి అన్ని రకాల పరీక్షలు నిర్వహించారు.మొదటి విడతలో భాగంగా 70 మందికి హైదరాబాద్ లోని శంకరం కంటి హాస్పిటల్ లో ఆపరేషన్ నిర్వహించారు. భూక్య జంపన్న హైదరాబాద్ శంకరం కంటి హాస్పిటల్ చేరుకొని దగ్గరుండి కంటి ఆపరేషన్ చేయించుకున్న వృద్ధుల యోగక్షేమాలు చూసుకుంటూ కంటి ఆపరేషన్లు విజయ వంతంగా పూర్తి చేసుకుని దగ్గరుండి మంగళవారం సాయంత్రం హైదరాబాదు నుండి ములుగు చేరుకున్నారు.కంటికి ఆపరేషన్ చేయించుకున్న వృద్ధులు,మహిళలు మాట్లాడుతూ..జంపన్న అందించిన సహకారం మేము జీవితంలో ఎప్పుడు కూడా మర్చిపోలేమని అన్నారు.ఆపరేషన్ కోసం ఒక్క రూపాయి కూడా ఖర్చు లేకుండా మంచి వసతి భోజనం కల్పించి ఒక కన్న కొడుకుల చూసుకున్న జంపన్న ఇంకా మాలాంటి పేదలకు సహాయం చేస్తూ ముందుకెళ్లాలని మనస్ఫూర్తిగా ఆశీర్వదిస్తున్నట్లు పేర్కొన్నారు.

# ట్రైబల్ వెల్ఫేర్ జూనియర్ కళాశాల పేరెంట్స్ కమిటీ చైర్మన్ గా బానోత్ మోహన్ నాయక్



**వరంగల్,అక్టోబర్01(ప్రజాజ్యోతి):**
ట్రైబల్ వెల్ఫేర్ జూనియర్ కళాశాల(దేవన్నపేట)పేరెంట్స్ కమిటీ చైర్మన్ గా వరంగల్ జిల్లా సంగెం మండలం చింతలపల్లి గ్రామానికి చెందిన బానోత్ మోహన్ నాయక్ రెండవ సారి ఎన్నికైనారు.గతంలో పలు సమస్యల పట్ల నిర్వీర్యం లేకుండా పరిష్కరించినందుకు గాను,మరోసారి చైర్మన్ గా ఎన్నుకున్నామని కళాశాల ప్రధానోపాధ్యాయురాలు జోష్ణ తెలిపారు.ఈ సందర్భంగా బానోతు మోహన్ మాట్లాడుతూ..విద్యార్థుల సమస్యలు పరిష్కరిస్తానని,నా పై బాధ్యతలు పెట్టిన కళాశాల ప్రిన్సిపాల్ జోష్నా,పేరెంట్స్ కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ పద్మావతి,జూనియర్ వైస్ ప్రిన్సిపాల్ సుజాత,సీనియర్ ఉపాధ్యాయులు కవిత,డిప్యూటీ వార్డెన్ సుమలత,టీచర్స్ బృందం,పేరెంట్స్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# గోల్డెన్ ఓక్ స్కూల్లో బతుకమ్మ, దసరా ఉత్సవాలు



**వరంగల్ సిటీ, అక్టోబర్ 1 (ప్రజాజ్యోతి):**
నగరంలోని శివనగర్ లోని గోల్డెన్ ఓక్ స్కూల్ లో మంగళవారం బతుకమ్మ మరియు దసరా ఉత్సవాలను సాంప్రదాయబద్ధంగా జరుపుకున్నారు. విద్యార్థిని, విద్యార్థులు సాంప్రదాయ దుస్తులు ధరించి ఈ ఉత్సవాలలో పాలుపంచుకున్నారు. సాంప్రదాయ పద్ధతిలో రంగురంగుల పువ్వులతో బతుకమ్మను అలంకరించి , బతుకమ్మ పాటలతో నృత్యాలు చేస్తూ పాఠశాల ఆవరణలో బతుకమ్మ పండగను జరుపుకున్నారు. దీంతో పాఠశాల ప్రాంగణం పండుగ శోభను సంతరించుకుంది. విద్యార్థులు రామాయణంలోని వివిధ పాత్రల వేషధారణలతో సన్నివేశాలను రూపొందించి ప్రదర్శించారు. ఈ ఏడాది పాఠశాలలో ఎకో ఫ్రెండ్లీ ఆలోచనతో రావణవధ దహనం చేసి పండుగను జరుపుకున్నారు. ఈ సందర్భంగా స్కూల్ కరెస్పాండెంట్ విజయ్ కుమార్ మాట్లాడుతూ పాఠశాల చైర్మన్ గంట రవి కుమార్ ఆకాంక్షతో పాఠశాలలో పండుగలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. భారతీయ సంస్కృతి సాంప్రదాయాలు నేటితరం విద్యార్థులకు తెలియజేయాలని సంకల్పంతో ఇట్టి కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి. మనోహర్ రావు, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు మరియు మహిళలు పాల్గొన్నా రు.

# బతుకమ్మ సంబరాలలో టీఎస్ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ నవీన్

**కేసముద్రం, అక్టోబర్ 01(ప్రజాజ్యోతి):**
మండలంలోని కల్వల టిఎస్ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ ఉపాధ్యాయ బృందం ఆధ్వర్యంలో తెలంగాణ బతుకమ్మ అస్తిత్వానికి, సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీకగా, ప్రకృతినే దేవతగా పూజించే, స్త్రీలలో ఉన్న ఆధ్యాత్మికమైన శక్తికి ప్రతిరూపకంగా జరుపుకునే బొడ్డెమ్మ , బతుకమ్మ ఉత్సవ వేడుకల్లో విద్యార్థులతో కలసి అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకలలో ప్రిన్సిపాల్ మాట్లాడుతూ కనుమరుగవుతున్న బతకమ్మ తెలంగాణ ప్రభుత్వం దీనికి పూర్వ వైభవం తీసుకొచ్చారనీ పకృతి దేవత అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో స్కూల్ యాజమాన్యం, ఉపాధ్యాయులు, పిల్లలు పాల్గొన్నారు.

## పూలను పూజించే పండుగ బతకమ్మ

### ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా ముందస్తు బతుకమ్మ వేడుకలు..



**కేసముద్రం, అక్టోబర్ 01 (ప్రజాజ్యోతి):**

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కల్వల లో మంగళవారం ముందస్తు బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు విద్యార్థులు, పూలలతో, అలంకరించి బతుకమ్మలను పేర్చి ఆటపాటలతో బతుకమ్మ వేడుకలను జరుపుకున్నారు . ఈ సందర్భంగా పాఠశాల, ఇన్చార్జి, ప్రధానోపాధ్యాయులు ఆర్ ఏకాంబ్రం మాట్లాడుతూ, తెలంగాణలో బతుకమ్మ ఆడపడుచులకు గొప్ప పండుగ,మనసాంప్రదాయ, సంస్కృతిని తెలియజేసేదే బతుకమ్మ అని కొనియాడారు, ప్రకృతిని నుంచి వచ్చిన, వివిధ పూలతో కొలిచే దేవతా మూర్తి , అని,చాటి చెప్పే పూల పండుగ బతుకమ్మ అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు సత్యనారాయణ, టి.సదానందం, పిఎస్ హెచ్.కె. వీరారెడ్డి, నాగేందర్, బిక్షపతి,యాకాబ్రం,రాజేంద్ర చారి,బాలశౌ రెడ్డి,రాములు,శ్రీనివాస్, పార్వతి,జుబేర్ అల్లి, రాము,కొప్పుల శంకర్, నాగరాజు,నవీన్, సిఅర్పి ఉదయ్, కృష్ణ,మోహన్ కృష్ణ, హరికృష్ణ, సుమలత, శ్రీదేవి, స్వరూప,రాధ, సునీల్,అమ్మ ఆదర్శ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## దొంగ ఖాతాలతో దోచేస్తున్న కిలాడి చైర్మన్..

### -అడిగినవారికి బెదిరింపులు..

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 01(ప్రజాజ్యోతి):**



బయ్యారం సొసైటి చైర్మన్ మూల మధుకర్ రెడ్డి భూమి పట్టాలు చేపించి ఇప్పిస్తానని చెప్పి లక్ష రూపాయలు తీసుకోని మోసం చేశాడని సుంకర రజినీ(60), ఆరోపించారు. బయ్యారం సొసైటీలో చైర్మన్ రౌడీ షీటర్ మూల మధుకర్ రెడ్డి దొంగ ఖాతాలు సృష్టించి లోన్స్ ఎత్తుకున్నాడని ఇది ఏమిటని అడిగితే సెప్టెంబర్ 01,2024న తెల్లవారు జామున 3.45 కి నన్ను చంపడానికి కొంతమందిని పంపించాడని దొంగ లోన్ కేసులు ఇంకా చాలా వున్నట్లు తనకు అనుమానంగా ఉందని, సమగ్ర విచారణ జరిపితే స్కాంలు బయట పడతాయని సోమవారం రోజు గ్రీవెన్స్ వేదికగా జరుగుతున్న కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కు ఆమె వినతి పత్రం అందజేశారు.అలాగే మండలంలోని కొల్లి అరవింద్ పేరిట 135000/-, కడారి సులోచన పేరిట లక్ష రూపాయలు ఇంకా చాలా మంది పేరిట సదరు వ్యక్తులకు తెలియకుండా రుణాలు పొందినాడని ఆమె తెలియజేశారు.సొసైటీ చైర్మన్ గా వ్యవహరిస్తూ ఇటువంటి అవకతవకలకు పాల్పడుతున్న ఆయనపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ను కోరినట్లు ఆమె తెలియజేశారు.అంతే కాకుండా గత కొన్నాళ్లుగా పెట్రోల్ బంక్ మంజూరు అయ్యిందని చెప్పి సొసైటీ డైరెక్టర్లు సహా అందరినీ నమ్మిస్తూ అవకతవకలకు పాల్పడుతున్నట్లు పత్రిక ముఖంగా సమాచారం తెలిపారు. జిల్లా కలెక్టర్ దీనిపై సమగ్ర విచారణ చేపట్టి బాధితులకు న్యాయం చేయాలని ఆమె కోరారు.

## పద్మ బ్రాహ్మణులకు ప్రభుత్వం గుర్తింపు కార్డులు జారీ చేయాలి

**శాయంపేట అక్టోబర్ 1 (ప్రజాజ్యోతి):**

పద్మ బ్రాహ్మణులకు ప్రభుత్వం గుర్తింపు కార్డులు జారీ చేయాలని పద్మ బ్రాహ్మణ పురోహిత సంఘం హనుమకొండ జిల్లా అధ్యక్షులు మలిపెద్ది కృష్ణశాస్త్రి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని శివ మార్కండేయ, శ్రీ వెంకటేశ్వర ఆలయ సముదాయాలలో మంగళవారం జిల్లా ఉపాధ్యక్షులు మార్త రాజకుమార్ అధ్యక్షతన జిల్లా ప్రథమ సమావేశం జరగగా ముఖ్యఅతిథిగా ఆయన పాల్గొని మాట్లాడారు. పద్మ బ్రాహ్మణులు పురోహితంలో ఎన్నో సమస్యలను ఎదుర్కొంటున్నారని అన్నారు. ఎంతోమంది నిరుపేదలు ఈ వృత్తిలో కొనసాగుతున్నారని, అర్హులైన నిరుపేదలందరికీ పెన్షన్లు, ఇల్లు లేని వారికి ఇంటి స్థలాలు, ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. పద్మ బ్రాహ్మణులకు హెల్త్ కార్డులు జారీ చేసి కార్పొరేట్ ఆసుపత్రులలో ఉచిత వైద్య సేవలు అందేలా చూడాలన్నారు. అనంతరం మార్కండేయ వ్రతాన్ని నిర్వహించారు. జిల్లా పాలకవర్గ సభ్యులను శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా అధ్యక్షులు గజ్జల ఓంకార్ శాస్త్రి,



తెలంగాణ రాష్ట్ర వేద పాఠశాల అధ్యక్షులు క్యాతం రాజకుమార్ శాస్త్రి, ఫిలిం డైరెక్టర్, కర్ణాటక కుక్కి దేవాలయ కమిటీ సభ్యులు తౌటం శ్రీనివాస్, మాజీ ఎంపీడీవో గొల్లపల్లి విద్యాసాగర్, మత్స్యగిరి స్వామి ఆలయ కమిటీ చైర్మన్ సామల బిక్షపతి, పద్మ బ్రాహ్మణులు రంగు యాదగిరి, చిందం కర్ణాకర్, మామిడి శివ సాయి, మామిడి సురేష్, కుసుమ రామకృష్ణ, రాచర్ల రాజు పాల్గొన్నారు.

## ఘనంగా మొదలైన బతుకమ్మ సంబరాలు

**వెంకటాపురం అక్టోబర్ 01(ప్రజాజ్యోతి) :**

ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హై స్కూల్ ఆవరణలో మంగళవారం బతుకమ్మ సంబరాలు ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.విద్యార్థిని, విద్యార్థులు,మహిళలు ప్రకృతి సిద్ధమైన రంగురంగుల పూలతో బతుకమ్మను పేర్చుకొని వచ్చి మధ్యాహ్నం నుండి బతుకమ్మ పాటలు పాడుతూ ఆడి,పాడి సాయంత్రం 6 గంటల సమయంలో స్కూల్ నుండి బయలుదేరి ప్రధాన మార్గం వెంట భారీ జన సందోహంతో వెళ్లి గ్రామ శివారులోని కంకల వాగులో బతుకమ్మలను నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, మహిళలు, వ్యాపారస్తులు,రాజకీయ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.



## ఫొటోగ్రాఫర్స్ మండల నూతన కమిటీ ఎన్నిక

**గార్ల, అక్టోబర్ 1(ప్రజా జ్యోతి) :**

గార్ల మండల ఫోటో, విడియోగ్రఫీ అసోసియేషన్ నూతన కమిటిని మంగళవారం స్థానిక మంగపతి భవనంలో ఎన్నుకున్నారు. ఈ ఎన్నికలలో అధ్యక్షునిగా బల్లెం దుర్గా ప్రసాద్, కార్యదర్శిగా శ్రీరామ్, కోశాధికారిగా రావూరి ప్రశాంత్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎన్నికకు సహకరించిన యూనియన్ సభ్యులకు వారు ధన్యవాదాలు తెలిపారు. వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని వారు తెలిపారు. ఫోటోగ్రాఫర్ కు ఆర్థిక సహాయం గార్ల మండల సీనియర్ ఫోటోగ్రాఫర్ భాను స్టూడియో ప్రొప్రైటర్ జింజిరాల భాస్కర్ భార్య అనారోగ్యంతో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలిసిన ఫోటోగ్రాఫర్లు భాస్కర్ కు ధైర్యం చెప్పి ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో



అక్కినపల్లి సతీష్, భాసిపంగు ప్రశాంత్, శ్రీనివాస్ రెడ్డి, విజయ్, నాగబాబు, వీరు, రాజు, రమేష్, ఏజస్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరికి నాణ్యమైన వైద్యం అందించాలి

## జిల్లా వైద్యాధికారి డాక్టర్ మధుసూదన్

**మహాముత్తారం, అక్టోబర్ 1 ప్రజాజ్యోతి :**

మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్యాధికారి డాక్టర్ మధుసూదన్ మంగళవారం పరిశీలించారు.అనంతరం ఆస్పిరేషన్ బ్లాక్ కార్యక్రమం లో భాగంగా వైద్య సిబ్బందికి పలు అంశాలపై అవగాహనా కల్పించారు.ప్రతి ఒక్కరికి నాణ్యమైన వైద్యం అందించాలని సూచించారు . స్టేట్ , నేషనల్ ఆరోగ్య కార్యక్రమాలపై రివ్యూ నిర్వహించారు.ఈకార్యక్రమంలో మండల వైద్యాధికారి డాక్టర్ సందీప్ డిపిఓ చిరంజీవి , డిడిఎం మధుబాబు, సి హెచ్ ఓ విద్యాసాగర్ , సూపర్ వైజర్ హేమలత , రమాదేవి , ఎమ్మెల్ హెచ్ పిలు , ఏఎన్ఎంలు ఆశ వర్కర్లు పాల్గొన్నారు.



## టేకుమట్ల ఉన్నత పాఠశాలలో ముందస్తు బతుకమ్మ సంబరాలు

**-బతుకమ్మలతోఉన్నత పాఠశాలఉపాధ్యాయులు విద్యార్థుల సంబరాలు**

**టేకుమట్ల అక్టోబర్01 ప్రజాజ్యోతి న్యూస్ :**

మండలకేంద్రంలో ముందస్తుబతుకమ్మ సంబరాలు ఉన్నత పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయురాలు సరిగొమ్ములకవిత ఆధ్వర్యంలో ఉపాధ్యాయసిబ్బంది విద్యార్థులుబతుకమ్మ సంబరాలు నిర్వహించారు. తెలంగాణఆత్మగౌరవ పండుగబతుకమ్మ పండుగను పురస్కరించుకొని విద్యార్థులు ఆటపాటలతో బతుకమ్మనుకొలుస్తూ భారతీయతెలంగాణ సాంస్కృతి సంప్రదాయాలను ప్రతిబింబజెస్తూ బతుకమ్మను స్ఫూర్తిగా తీసుకుంటూ కష్టకాలంలో బెదిరిపోకుండా ధైర్యంగా సాహసంగా నేటి పరిస్థితుల మీద తమఉనికిని కాపాడుకోవాలని విశ్వాసం తెలియజేస్తూ ప్రతిమహిళ ధైర్యంగా ఉండాలనితమ యొక్క ఆటపాటలతో గౌరమ్మను భక్తిశ్రద్ధలతో కొలుస్తూ బతుకమ్మలను పేర్చి ఆటపాటలతో పూజించారు .ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పంకజఅనిత, నెరుపటి ఆనంద్, ప్రకాష్, తిరుపతి, కృష్ణారావు రంగారెడ్డి,మోజేస్, అనురాధ,రమాదేవి, చాగంటిఆనంద్, తదితరులు విద్యార్థులు పాల్గొన్నారు.





## పిల్లలకు సాంప్రదాయ వారసత్వాన్ని అందివ్వాలి

**- రావుల కళాభాయి**

**- ఘనంగా బొడ్డెమ్మ నిమజ్జనం**

**వరంగల్ సిటీ, అక్టోబర్ 1 (ప్రజాజ్యోతి):**

పిల్లలకు ఆస్తులతో పాటు సాంప్రదాయ వారసత్వాన్నీ అందివ్వాలని బొడ్డెమ్మ ఉత్సవాల నిర్వాహకురాలు రావుల కళాబాయి అన్నారు. నగరంలోని రంగశాయిపేట కటిక వాడలో బొడ్డెమ్మ సంబురాలు అంబరాన్ని అంటాయి. 9 రోజులు ఆడిన పీట బొడ్డెమ్మ (గౌరమ్మ)ను మంగళవారం స్థానిక బెస్తం చెరువులో నిమజ్జనం చేశారు. పిల్లలు, మహిళలు ఆటపాటలతో మళ్లీ రావాలమ్మ అంటూ గౌరమ్మను గంగమ్మ ఒడికి చేర్చారు. ఈ సందర్భంగా రావుల కళాబాయి మాట్లాడుతూ మన పండుగలే మన సంస్కృతి, సాంప్రదాయాలు అని వాటిని గౌరవించడంతో పాటు వాటిని భావి తరాలకు అందించాల్సిన బాధ్యత మన పై ఉందన్నారు. ఆడ పిల్ల పుడితే బొడ్డెమ్మ వేసుకుంటా అని మొక్కుకొని మరి బొడ్డెమ్మను వేసుకునే వారన్నారు. ఆదిశక్తి జగన్మాత అయిన గౌరమ్మ (పార్వతి) ను మహిళలు తమ ఇష్ట దైవంగా కొలుస్తూ పూజించడం అందులో ప్రకృతిని ఆరాధించే విధంగా తీరొక్క పూలను పేర్చి పూలల్లోనే దేవతను చూసే గొప్ప సాంప్రదాయం కలిగి ఉన్నందుకు తెలంగాణ ఆడపడుచుగా గర్వపడాలన్నారు.. ఈ వేడుకల్లో పెద్ద



సంఖ్యలో మహిళలు, పిల్లలు పాల్గొన్నారు. రంగశాయిపేటలోని సుభాష్ చంద్రబోస్ పరపతి సంఘంలో శంకేశి కోమల, శేర్ల నర్సమ్మ, మమత ల ఆధ్వర్యంలో 15 సంవత్సరాల నుండి, బక్కివాడ లో దామెరకొండ శ్రీలత, రజితల ఆధ్వర్యంలో 20 సంవత్సరాల నుండి, సగర వీధిలో బర్ల అర్చన, కోడిపాక సూర్యమ్మ ల ఆధ్వర్యంలో 15 ఏళ్ళ నుండి, వాటర్ ట్యాంక్ వద్ద మార్క సునీత మంజుల ల ఆధ్వర్యంలో 6 సం. ల నుండి, యాదవ వాడలో కత్తెరపల్లి ఐలమ్మ, కావ్య ల ఆధ్వర్యంలో 52 ఏళ్లుగా, ఆదర్శ నగర్లో స్థానిక మహిళల ఆధ్వర్యంలో బొడ్డెమ్మ ఉత్సవాలను నిర్వహించి మంగళవారం స్థానిక బెస్తం చెరువులో నిమజ్జనం చేశారు..

## రైతులకు రుణమాఫీ అందే వరకు పోరాడుతాం



**-మాజీ మంత్రి ఎర్రబెల్లి**

**పాలకుర్తి అక్టోబర్ 01( ప్రజా జ్యోతి ) :**

రైతులకు రుణమాఫీ అందే వరకు రైతులతో కలసి పోరాటం నిర్వహిస్తామని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు తెలిపారు.మండల కేంద్రంలో శ్రీ సోమేశ్వర ఫంక్షన్హల్లో పాలకుర్తి, కొడకండ్ల, దేవరుప్పుల బి ఆర్ ఎస్ కార్యకర్తలతో రైతు రుణమాఫీ చేయాలని బి ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పసునూరి నవీన్ అధ్యక్షతన ధర్నా సమీక్ష సమావేశం మంగళవారం నిర్వహించడం జరిగినది. మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూ



కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో ఆరు గ్యారంటిలు అమలు చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చి సంవత్సరం అయిన ఆరు గ్యారంటీలు అమలు చేయలేదని తెలిపారు.రైతు రుణమాఫీ 2 లక్షలు పూర్తి కాలేదని, రైతు భరోసాఎకరాకు 15000,రైతు కూలీలకు 12,000, రైతులు పండించిన పంటకు బోనస్ 500 ఇవ్వలేదని రైతులు స్పందించి ఈనెల నాలుగున నిర్వహిస్తున్న ధర్నా కార్యక్రమానికి స్వచ్ఛందంగా రావాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు వివిధ గ్రామాల పార్టీ అధ్యక్ష కార్యదర్శులు మాజీ ప్రజా ప్రతినిధులు, రైతు కమిటీ సభ్యులు, మహిళా, యూత్ ,నాయకులు తదితరులు పాల్గొన్నారు

## నీతిమాలిన కుక్కలు..కేటీఆర్, హరీష్ రావులు

**-మంత్రి కొండా సురేఖమ్మపై పనికిమాలిన ట్రోలింగ్ లా..!**

**-పద్ధతి మార్చుకోకపోతే బట్టలూడదీసి కొడతాం**

**-బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు వేముల మహేందర్ గౌడ్ హెచ్చరిక**

**మొగుళ్లపల్లి అక్టోబర్ 01 ప్రజాజ్యోతి:**



నీతిమాలిన కుక్కలు కేటీ రామారావు, హరీష్ రావులని మంత్రి కొండా సురేఖమ్మపై పనికిమాలిన ట్రోలింగ్ లు చేస్తూ.. అవమానపరిచే విధంగా వ్యవహరిస్తూ..మహిళా లోకాన్ని కించపరుస్తున్న కేటీ రామారావు, హరీష్ రావులు పద్ధతి మార్చుకోకపోతే రోడ్డుపై బట్టలూడదీసి కొడతామని బీసీ సంక్షేమ సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు వేముల మహేందర్ గౌడ్ హెచ్చరించారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. బహుజన ముద్దుబిడ్డ, పేద ప్రజలకు సేవ చేయడంలోనే దైవత్వం దాగి ఉందని భావించి.. నిరంతరం ప్రజాసేవకే అంకితమైన మంత్రి కొండా సురేఖమ్మ సిద్దిపేట జిల్లా ఇన్చార్జి మంత్రిగా కళ్యాణ లక్ష్మి, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సందర్భంలో ఎంపీ రఘునందన్ రావు మంత్రి సురేఖమ్మను తోబుట్టుగా భావించి..మంచి హృదయంతో గౌరవంగా దండ వేస్తే..ఆ సందర్భాన్ని..ఈ నీతిమాలిన కుక్కలు అసభ్యకరంగా ట్రోల్ చేస్తూ..ఆగౌరవ పరచడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. ఈ బీఆర్ఎస్ నీతిమాలిన కుక్కలు చేసిన ట్రోలింగ్ లు బాధాకరంగా ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కేటీ రామారావు, హరీష్ రావులు పద్ధతి మార్చుకోకపోతే బీసీ సమాజం, మహిళలోకం చూస్తూ ఊరుకోబోదని హెచ్చరించారు.

## మల్సాని ప్రమీలమ్మ మృతి

**-పలువురు ప్రముఖుల సంతాపం**



**మొగుళ్లపల్లి అక్టోబర్ 01 ప్రజాజ్యోతి :**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మల్సాని బాపూరావు, మల్సాని రాజేశ్వర్ రావుల తల్లి మల్సాని ప్రమీలమ్మ (82) సోమవారం రాత్రి అనారోగ్యంతో మృతి చెందింది. కాగా మంగళవారం పలువురు ప్రముఖులు ఆమె భౌతిక కాయాన్ని సందర్శించి..పూలమాలలు వేసి..ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి.. పరామర్శించారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని.. స్వర్గలోక ప్రాప్తిరస్తు కలగాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు.

# ఆలయ అభివృద్ధి కోసం పాటుపడుతాం

**-రామాలయం నూతన కమిటీ చైర్మన్‌గా అలువాల శ్రీనివాస్**



**ఏటూరునాగారం, అక్టోబర్ 1, (ప్రజా జ్యోతి) :**
మండల కేంద్రంలోని శ్రీసీతారామచంద్రస్వామి ఆలయ అభివృద్ధి కోసం పాటుపడుతామని ఆలయ చైర్మన్ అలువాల శ్రీనివాస్, పాలక వర్గ సభ్యులు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని రామాలయంలో నూతన కమిటీ ప్రజల సమక్షంలో జరిగింది. గ్రామ పెద్దల సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నిక జరిగింది. కొత్తగా ఎన్నికైన కమిటీ సభ్యులు ప్రహరి, యగ్నశాల, ఫంక్షన్‌హాల్ నిర్మాణం పనులు చేపట్టడం జరుగుతుందన్నారు. ఉపాధ్యక్షులు ధన్నపునేని కిరణ్, చెన్న రాంబాబు, ప్రధాన కార్యదర్శి కత్తెర శ్రీనివాస్, సహాయ కార్యదర్శి గడ్డం వినయ్, కోశాధికారి తాడూరి దీనబంధవస్వామి, ప్రచార కార్యదర్శులు పెండ్యాల సంతోష్, సిరిపురం చంద్రశేఖర్, సహాయ ప్రచార కార్యదర్శిగా సిసింద్రి,సంస్కృతి కార్యదర్శులుగా బాల్య ప్రసాద్, బాలజీబ్రహ్మం, ఇర్సవడ్ల భిక్షపతిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అలాగే కార్యవర్గ సభ్యులుగా మామిడి రాంబాబు, సర్వ అక్షిత్‌కుమార్, గడ్డం మహేష్, బట్టు రమేష్, అంగాల వీరన్న, వెలకంటి శ్రీనివాస్, గడ్డం కొండల్, దాసరి కృష్ణ, కందగట్ల రమేష్, కోట శ్రీనివాస్, పిట్టల శివుడు, మెర్గు వెంకటేష్, మాదరి మధు, గడదాసు శివ, గుడికందుల సతీష్ లను ఎన్నుకున్నారు. గౌరవ సలహాదారులుగా కాకులమర్రి చక్రధర్‌రావు, ఇర్సవడ్ల వెంకన్న, తాడూరి రఘు, తుమ్మ మల్లారెడ్డి, నూక ప్రభాకర్, పోగుల లక్ష్మీనారాయణ, నూతి రమేష్, గుడ్ల దేవేందర్, చిప్ప అశోక్, పర్వతాల లాలయ్య, మోడెం రమేష్, సప్పిడి రాము, పొలినేని సంపత్‌రావు, దొడ్డ సాంబయ్య, సరికొప్పుల వెంకటేశ్వర్లు ఎగ్గడి వెంకటేశ్వర్లు ఎన్నికయ్యారు. కార్యక్రమంలో నరేందర్, శ్రీనివాస్, రాజేష్, సతీష్, తదితరులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ



**ఏటూరు నాగారం ,అక్టోబర్ 1,(ప్రజా జ్యోతి) :**
మనం ఎల్ఫేర్ సొసైటి ఆకులవారిఘనపురం సొసైటి వ్యవస్థాపకులు చౌలం.శ్రీనివాసరావు ప్రధాన కార్యదర్షి, సభ్యులు చౌలం. వికాస్, కురసం, శశికుమార్ ఆధ్వర్యంలో విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ చేశారు. మహనీయులు గాంధీ జయంతి, ఆశయాలను పురస్కరించుకొని మారుమూల గిరిజన గ్రామ ప్రాంతమైన చింతలపాడు భూటారం. ఎక్కేలకు దాదాపు 5 కిలోమీటర్ల దూరం అటవీ ప్రాంతంలో 56 కుటుంబాలు ఉన్నాయి. అంగన్వాడిలో 38 చిన్నారి పిల్లలకు మధ్యహాన్న భోజనం తరువాత చిన్నారులు విశ్రాంతి సమయంలో నిద్రకు ఇబ్బంది పడుతున్నారని తెలుసుకొని చిన్నారులకు మధ్యహాన్న నిద్ర సమయంలో నిద్రించడానికి కనీస వసతులైన బెడ్ షీట్స్ లేనందున వారికి గ్రామస్తులు సమక్షంలో చిన్నారులకు దుప్పట్ల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ సిడిపిఓ ప్రేమలత, సూపర్వైజర్ ఆఫ్రిన్ ఏటూరునాగారం సూచనల మేరకు అక్కడి స్థానిక అనాగన్వాడీ టీచర్ యాలం. శ్రీలత, ప్రత్యేక బ్రిడ్జి పాఠశాల లో 14 మంది పిల్లలు ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు కుడుతుల. సతీష్, గ్రామ పెద్దలు చౌలం. సోమయ్య గ్రామస్తుల సమక్షంలో సొసైటీ నిర్వాహకులకు కృతజ్ఞతలతో సంతోశం వ్యక్తం చేశారు. ఇక్కడ వర్షాకాలం రోడ్డు లేక ప్రయాణంలో కాలి నడకన 4 ఒర్రెలు దాటుతూ చాలా ఇబ్బంది ఉంటుంది. అయినా బోదనా సిబ్బంది కనీస రోడ్డు సౌకర్యం లేదు. ప్రస్తుతం బురుదలో కాలి బాటలోనే వచ్చి విధులు నిర్వహిస్తున్నందుకు ఇంకా మంచి సేవలు అందించాలని కృతజ్ఞతలు అభినందనలు తెలియచేశారూ. ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

# అంధ కళాకారులకు ఆర్థిక సహాయం



**పాలకుర్తి, అక్టోబర్ 01( ప్రజా జ్యోతి ) :**
మండల కేంద్రానికి చెందిన అంధ కళాకార సోదరులు మారోజు భీష్మా చారి, శంకరాచారి లకు విశ్వకర్మ నాలెడ్జ్ సెంటర్ వ్యవస్థాపకులు విశ్వనాథుల పుష్పగిరి దాతల సహాకారంతో మంగళవారం ఆర్థిక సహాయం అందచేయడం జరిగినది. అంధ కళాకారుల జీవన స్థితిగతుల, కథనాలపై స్పందించి పుష్పగిరి అంధ కళాకారుల ఇంటికి వచ్చి కుటుంబ పరిస్థితిని అడిగి తెలుసుకొని దాతల సహకారంతో ఆర్థిక సహాయం అందజేసారు. అంధ కళాకారులకు దాతలు తేజ డైమండ్స్ అధినేత వంగాల శ్రీనివాస్, మదనపల్లి భాస్కరా చారి(రాయలసీమ), ఎం ఎన్ ఆచార్య, కందుకూరి రమేష్ ఆచారి, గడియారం నాగరాజు, అడ్వొకేట్ కమ్మరి హరికృష్ణ, మారోజు భీష్మాచారిల సౌజన్యంతో ప్రతి నెల ఆర్థిక సాయం అందిస్తామని, వారి పిల్లల చదువులకు కూడా తోడ్పడుతామని తెలిపారు. ప్రభుత్వం స్పందించి వారికీ ప్రదర్శనలు ఇప్పించాలని, కళాకారుల పెన్షన్ మంజూరు చేసి ఆర్థికంగా ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సోమనాథ కళాపీఠం అధ్యక్షులు రాపోలు సత్యనారాయణ, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గూడూరు లెనిన్, జిలుకర తిరుమల్, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో రాణించాలి



**చిట్యాల ( ప్రజా జ్యోతి) అక్టోబర్ 1 :**
రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి రాణించాలని మండల అధ్యక్షులు వెంకటేష్ గౌడ్ అన్నారు.మంగళవారం బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని జిల్లా కన్వీనర్ జన్మ మొగిలి ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పరిపాలనపై ప్రజలకు జన్మదిన విశ్వాసం పెరిగింది అన్నారు ప్రతి ఒక్క భారతీయుడు భారతీయ జనతా పార్టీ వైపు మక్కువ చూపుతున్నారని తెలిపారు. ప్రారంభ స్థానిక ఎన్నికల్లో బిజెపి పార్టీ స్థానాలను అత్యధికంగా గెలుపొందించాలని సందర్భంగా కోరారు.ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు గజనాల రవీందర్ యువ మోర్చా మండల అధ్యక్షులు మైదం శ్రీకాంత్ ఎస్టి మోర్చా జిల్లా కార్యదర్శి కింసరపు ప్రభాకర్ శక్తి కేంద్ర ఇన్చార్జీలు చింతల రాజేందర్ సంపత్ సారంగ పాణి తదితరులు పాల్గొన్నారు.

## ఆకుకూరలు, చిరుధాన్యాల్లో పోషకాలు

**-సీడీపీవో రామాదేవి**



**బచ్చన్నపేట,అక్టోబర్ 01(ప్రజాజ్యోతి):**
పిల్లలకు పోషకలోపం తలెత్తకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సీడీపీవో రమాదేవి అన్నారు. బచ్చన్నపేట మండలం నక్కవానిగూడెంలో అంగన్వాడీ టీచర్లుతో సమావేశం నిర్వహించారు. అనంతరం పదవీ విరమణ అయిన అంగన్వాడీ టీచర్లులను సన్మానం చేశారు. పోషక లోపాన్ని నివారించడం కోసం ఎలాంటి ఆహారం తీసుకోవాలో తల్లులకు అవగాహన కల్పించాలన్నారు. సకాలంలో ఆహారం ఇవ్వాలని, చిన్నారుల ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు ఉండాలని అంగన్వాడీ టీచర్లకు సూచించారు. ఆకుకూరలు, చిరుధాన్యాల్లో పోషకాలు ఎక్కువగా ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ కవిత, అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వేద స్కూల్లో ముందస్తు బతుకమ్మ సంబరాలు,

**శాయంపేట అక్టోబర్ 1 ప్రజా జ్యోతి :**
మండలంలోని పెద్దకోడపాక గ్రామంలోని శ్రీవేద పాఠశాలలో మంగళవారం ముందస్తు బతుకమ్మ సంబరాలు విద్యార్థిని విద్యార్థులు ఘనంగా జరుపుకున్నారు. ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో విద్యార్థులు పాఠశాలలోని బతుకమ్మలను తయారుచేసి బతుకమ్మ ఆటపాటలతో కోలాటాలతో ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు విజయ్ మాట్లాడుతూ తెలంగాణ ఆడపడుచుల ఆత్మ గౌరవ పండుగ బతుకమ్మ పండుగ అని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ప్రియాంక, వేద, కీర్తి రెడ్డి, సల్మా తదితరులు పాల్గొన్నారు.

# పోయిరా బొడ్డెమ్మ పోయిరావమ్మా బొడ్డెమ్మ నిమజ్జనం

**పర్వతగిరి, అక్టోబర్ 01 (ప్రజాజ్యోతి) :**

పర్వతగిరి మండల కేంద్రం అల్లూరి కాలని కి చెందిన మహిళలు,యువతులు బొడ్డెమ్మను ప్రతిష్టించి 9 నవరాత్రులు ఆటపాటలతో బొడ్డెమ్మ నియమ నిబంధనలతో నిర్వహించారు. తెలంగాణ సంస్కృతితో ప్రభావితమైన ప్రాంతాల్లో ఈ బొడ్డెమ్మ పండుగ చేసుకోవడం విశేషం. బొడ్డెమ్మను తయారు చేసే విధానం ఎక్కువగా పీట బొడ్డెమ్మను తయారు చేసి పూజిస్తారు. ఈ పండుగ జరుపుకొనే వారికి ఆనవాయితీ ఉంటుంది. బతుకమ్మను పేర్చినట్లు ఇంటింటా బొడ్డెమ్మను పేర్చరు. కేవలం ఆనవాయితీ ఉన్న వారు మాత్రమే ఊరికి ఏ ఒక్కరో తయారుచేస్తారు. ఆ బొడ్డెమ్మనే ఊరిలోని పెళ్లి కాని ఆడపిల్లలంతా కలిసి కొలుస్తారు. ముఖ్యంగా పీట బొడ్డెమ్మను తయారుచేయాలంటే చతురస్రాకారంలో ఉన్న చెక్క పీట కావాలి. అదవి నుంచి పుట్టమన్ను తేవాలి. పిండిల కలిపి పీట మీద గుండ్రంగా ఐదు దొంతరలుగా పేర్చాలి. పై దాకా గోపురం ఆకారంలో వచ్చేలా చేయాలి. ఆ పైన ఓ చిన్న గిన్నె, అందులో పసుపు గౌరమ్మ పెడతారు. ఈ విధంగా బొడ్డెమ్మను తయారు చేసిన తర్వాత ఎవరికైతే ఆనవాయితీ ఉంటుందో వాళ్ల ఇంటి ఆవరణలో ఊడ్చి శుభ్రం చేసి ఎర్రమట్టితో అలికి, మంచిగా ముగ్గులు వేస్తారు. మధ్యలో ఈ బొడ్డెమ్మను పెట్టి, రకరకాల పూలతో అలంకరించి, కన్నెపిల్లలు బాలికలు చుట్టూ తిరుగుతూ 'బొడ్డెమ్మ బొడ్డెమ్మా కోల్- బిడ్డాలెందరూ కోల్ అంటూ కోలాటం ఆడుతారు.



చివరలో 'నిద్రపో బొడ్డెమ్మ నిద్ర పోవమ్మా. నిద్రాకు నూరేండ్లు-నీకు వెయ్యేండ్లు. నిను గన్న తల్లికీ నిండా నూరేండ్లు' అంటూ పాడి తర్వాత బొడ్డెమ్మను జాగ్రత్తగా తీసి దేవుని ముందు పెడతారు. ఇలా 9 రోజుల పాటు ఆడి చెరువు దగ్గరికి తీసుకువెళ్లారు. అక్కడ చెక్కపీట మీద నుంచి బొడ్డెమ్మను తీసి నీటిలో నిమజ్జనం చేస్తూ 'పోయి రా బొడ్డెమ్మ పోయి రావమ్మా' అంటూ బొడ్డెమ్మతో పాటు ముందురోజుల వాడిపోయిన పూలను కూడా పోలుకమ్మ చెరువులో నిమజ్జనం చేసారు. ఈ కార్యక్రమంలో పర్వతగిరి గ్రామస్తులు, మహిళలు, యువతులు తదితరులు పాల్గొన్నారు.

# బ్యాంకర్లు సహకరించాలి:జిల్లా కలెక్టర్ డా.సత్య శారద



**వరంగల్ సిటీ, అక్టోబర్ 1(ప్రజాజ్యోతి):**

ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలపై బ్యాంకర్లు దృష్టి సారించి వాటిని విజయవంతం చేసేందుకు సహకరించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా అన్నారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో కలెక్టర్ బ్యాంకర్లతో 2024-25 మొదటి త్రైమాసిక డిస్ట్రిక్ట్ కన్సల్టేటివ్ మీటింగ్ (డీసీసీ) సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలను నిర్వహించేందుకు బ్యాంకర్లు సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో మొదటి మూడు నెలలు బ్యాంకర్లు ప్రజలకు ఎలాంటి సహకారాలు అందించారో వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో (24 -25) రూ. 6642.62 కోట్ల రూపాయలను లక్ష్యంగా ఎంచుకోగా ఏప్రిల్ నుండి జూన్ వరకు రూ.2261.85 కోట్లను రుణాల రూపంలో ఇచ్చారని, 34.08 శాతం లక్ష్యాన్ని సాధించామని ఎల్డీఎం హావేలి రాజు వివరించారు. పీఎం సన్నిధి పథకంలో భాగంగా ఇప్పటివరకు 57,212 మంది వీధి వ్యాపారులకు మెప్మా ద్వారా రుణాలు మంజూరు చేసినట్లు చెప్పారు. పంట రుణాలకు గాను 1802.08 కోట్ల రూపాయలు రైతులకు అందివ్వాలని లక్ష్యంగా పెట్టుకోగా జూన్ వరకు 351.16 కోట్ల రూపాయలు అందించారని వివరించారు. వ్యవసాయ రంగంలో ఈ ఆర్థిక సంవత్సరానికి గాను 3785.18 కోట్ల రూపాయలు లక్ష్యంగా పెట్టుకోగా రూ. 988.84 కోట్లు అందించినట్లు తెలిపారు. భారీ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు 997.63 కోట్ల రూపాయలకు గాను రూ. 541.51 కోట్లు, ప్రాధాన్యత ఉన్న రంగాలకు రూ. 4891.15 కోట్లకు గాను రూ. 1586.91 కోట్లు అందించినట్లు తెలిపారు. స్వయం సహాయక సంఘాలకు రూ. 628 కోట్లకు గాను రూ. 318.49 కోట్లు ఇచ్చినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీ కన్వీనర్ ఎల్డీఎం యూబీఐ హావేలి రాజు, యూనియన్ బ్యాంకు డి ఆర్ హెచ్ మహేష్, ఆర్బీఐ ఏజీఎం పల్లవి, నాబార్డ్ ఏజీఎం రవి , డీఆర్డీఓ కౌసల్యాదేవి, జెడ్పి సీఈఓ రామిరెడ్డి, వ్యవసాయ అధికారి, ఇండస్ట్రియల్ అధికారి సల్మాన్ రాజ్, పశుసంవర్ధక శాఖ అధికారి బాలకృష్ణ, జిల్లా ఎస్సి కార్పొరేషన్ అధికారి సురేష్, సంబంధిత శాఖల అధికారులు, అన్ని బ్యాంకుల కంట్రోలర్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# పూలను పూజించే గొప్ప సంస్కృతి తెలంగాణది

**- ఏకశిలా విద్యాసంస్థల ఛైర్మన్ గౌరు తిరుపతిరెడ్డి**

**హన్మకొండ, అక్టోబర్01(ప్రజా జ్యోతి):**

పూలను పూజించే గొప్ప సంస్కృతి తెలంగాణది అని ఏకశిలా విద్యాసంస్థల ఛైర్మన్ గౌరు తిరుపతిరెడ్డి అన్నారు. మంగళవారం హన్మకొండ రెడ్డి కాలనీలోని ఏకశిల కాన్సెప్ట్ స్కూల్ లో తెలంగాణ ఆడపడుచుల విశిష్ట పండుగైన బతుకమ్మ ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినిలు రకరకాల పూలతో బతుకమ్మలను పేర్చి సుందరంగా అలంకరించి పాఠశాల ఆవరణలో బతుకమ్మ ఆటను చప్పట్లతో సంప్రదాయ ఉయ్యాల పాటలు ఆలపిస్తూ బతుకమ్మ ఉత్సవాలను ఆనందోత్సాహాల మధ్య పాల్గొన్నారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో విద్యార్థులను ఉద్దేశించి ఏకశిల విద్యాసంస్థల ఛైర్మన్ గౌరు తిరుపతి రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ఆడపడుచులకు అత్యంత ప్రీతిపాత్రమైన బతుకమ్మ పండుగ ప్రాముఖ్యతను దాని నేపధ్యాన్ని వివిధ రకాల పూలను వాటి వినియోగం వెనుక ఉన్న విశిష్టతను ఆరోగ్య విషయాలను వివరించి విద్యార్థులకు శు



భాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ స్వప్న రెడ్డి , ఉపాధ్యాయులు శోభ, జయ, హరిత, పావని, విజయలక్ష్మి, సుకన్య, కావ్యశ్రీ విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు .

# గ్రామ శాఖ అధ్యక్షులుగా శ్రవణ్ కుమార్ ఎన్నిక,

**శాయంపేట అక్టోబర్ 1 (ప్రజా జ్యోతి :**



మండలంలోని గోవిందపూర్ బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులుగా దాసి శ్రవణ్ కుమార్ ఎన్నికయ్యారు. మంగళవారం గోవిందా పూర్ గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ విస్తృత సమావేశం నిర్వహించారు. రాబోయే రోజుల్లో పార్టీని పటిష్టపరచడానికి తగు సూచనలు, సలహాలు చేశారు. మాజీ ఎంపీపీ మెతుకు తిరుపతి రెడ్డి ఆధ్వర్యంలో గ్రామ శాఖ కమిటీని ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా నర్ర రాజు, ఉపాధ్యక్షులుగా బొత్స మహేందర్, బైరి రాజకుమార్, సంయుక్త కార్యదర్శిగా రాజేశ్వరరావు, ప్రచార కార్యదర్శిగా కాల్వల సతీష్ లను ఎన్నుకున్నారు. శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ గ్రామంలో పార్టీని మరింత బలోపేతం చేస్తానని తెలిపారు. ఎన్నికకు సహకరించిన నాయకులందరికీ ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ మాజీ వైస్ ఛైర్మన్ మారేపల్లి నందం, మాజీ మండల అధ్యక్షులు గుర్రం రవీందర్, మాజీ ఎంపీటీసీ, ఎంపిటిసి ల ఫోరం అధ్యక్షులు మేకల శ్రీనివాస్, మాజీ సర్పంచ్ ప్రసాద్, బైరి శ్రీను, నాయకులు కొమ్ముల శివ, గడిపే విజయ్, మోహన్, కరుణ్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి చేయూత అందించిన తంగళ్ళపల్లి రమేష్



**హన్మకొండ, అక్టోబర్01(ప్రజా జ్యోతి):**

హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం పెంచికలపేట గ్రామంలో ఇటీవలే మరణించిన మైస కొమురయ్య కుటుంబాన్ని పొన్నం యువసేన వ్యవస్థాపకులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తంగళ్ళపల్లి రమేష్ పరామర్శించి మైస కొమురయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబానికి ఆ భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని వారి కుమారులైన మైస చిరంజీవి మైస శ్రీనివాస్ లను పరామర్శించినారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలకు సహాయం చేయడంలో ఎంతో తృప్తిగాఉందని ఆ భగవంతుడు మరింత సేవ చేసే భాగ్యం కల్పించినట్లయితే మండలంలో ఉన్నటువంటి ప్రతి గ్రామంలోని నిరుపేద కుటుంబాలకు సహాయం చేయడానికి మరింత ముందుగా వేగంగా సహాయం చేయడానికి తోడ్పడతానని అన్నారు. ఈ కార్యక్రమంలో పెంచికలపేట కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ముప్పు శీను, సాముల మల్లారెడ్డి, దాట్ల ప్రవీణ్, బోనగాని కరుణాకర్, కాళ్ల శీను, తాళ్ల పెల్లి సంపత్, దాట్ల ప్రవీణ్, దాట్ల వీరయ్య, కళ్యాణ్, మైసా శ్రీకాంత్, సూరార గ్రామం మాజీ వార్డ్ మెంబర్ చెల్లూరు వేణు, మండల సోషల్ మీడియా అధ్యక్షులు చిలుముల వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి.



**హనుమకొండ జిల్లా ప్రతినిధి: అక్టోబర్ 01, ప్రజా జ్యోతి.**

స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ పరిధిలోని ఐనవోలు మండలం వెంకటాపూర్, గర్మిళ్లపల్లి గ్రామాలకు చెందిన 5గురు కల్యాణ లక్ష్మి లబ్ధిదారులకు 5లక్షల 580రూపాయల విలువగల చెక్కులను, అలాగే ఇద్దరు ముఖ్యమంత్రి సహాయ నిధి లబ్ధిదారులకు 27వేల రూపాయల విలువగల చెక్కులను మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి హన్మకొండ కనకదుర్గ కాలనిలోని ఎమ్మెల్యే నివాసంలో లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు పేద ప్రజలకు ఎంతో ఆసరాగా నిలుస్తున్నాయని అన్నారు. పేదల సంక్షేమానికి ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తుందని పేర్కొన్నారు. కల్యాణ లక్ష్మి పథకం ద్వారా ఆడపిల్లల తల్లిదండ్రులకు ఆర్థిక భారం తగ్గిందని తెలిపారు. అర్హులైన ప్రతీ ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందే విధంగా చూస్తానని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కమిషనర్ కు వినతిపత్రం ఇచ్చిన సిపిఎం పట్టణ కమిటీ.



**పరకాల, అక్టోబర్ 01, ప్రజా జ్యోతి.**

పరకాల పట్టణంలోని మున్సిపల్ కమిషనర్ నరసింహకు సిపిఎం పార్టీ నాయకులు కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. పరకాల పట్టణంలో ఉన్న సెంట్రల్ లైటింగ్స్ అంబేద్కర్ సెంటర్ నుండి వ్యవసాయ మార్కెట్ వరకు అలాగే పరకాల మెయిన్ రోడ్ అలాగే వాడలల్లో ఇంటి సమీపాల్లో వీధి దీపాలు వెలుగు గాక ప్రజల , వాహన దారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వీధి దీపాలు మరమ్మత్తు చేపించాలని కోరగా కమిషనర్ సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి బొచ్చు కళ్యాణ్, పట్టణ నాయకులు మడికొండ ప్రశాంత్, హేమంత్, ఈశ్వర్, సాయి తేజ, శివ, అరవింద్ పాల్గొన్నారు.

# బ్రిలియంట్ హైస్కూల్లో సందడిగా ముందస్తు బతుకమ్మ వేడుకలు..

- ఘనంగా ఆటపాటలతో ఆకట్టుకున్న చిన్నారులు
- ప్రకృతిని ఆరాధించే పండుగ 'బతుకమ్మ



**డోర్నకల్ అక్టోబర్ 1(ప్రజా జ్యోతి) :**

తెలంగాణలో బతుకమ్మ పండుగ ప్రకృతిని ఆరాధించే పెద్ద పండుగ స్థానిక కరస్పాండెంట్ వక్కొంతుల అప్పారావు తెలిపారు. మంగళ వారం డోర్నకల్ బ్రిలియంట్ హైస్కూల్లో విద్యార్థినులు బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో బ్రిలియంట్ కరస్పాండెంట్ వక్కంతుల అప్పారావు మాట్లాడుతూ.. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయానికి బతుకమ్మ పండుగ ప్రతీకని కొనియాడారు.పుష్పాలు బాగా వికసించే కాలంలో జలవనరులు సమృద్ధిగా పొంగి పొర్లే సమయంలో బతుకమ్మ పండుగ వస్తుందన్నారు. భూమి, జలంతో మానవ అనుబంధాన్ని గొప్ప సంబురంగా బతుమ్మ పండుగ జరుపుకొంటారని వివరించారు.బ్రిలియంట్ హైస్కూల్లో బతుకమ్మ సంబరాలు కన్నుల పండువగా జరిగాయి. అనంతరం దుర్గ నవరాత్రులు లో భాగంగా పిల్లలు వేషధారణలో కాళికా అమ్మవారి అవతారంలో మహిషాసురుని వధించటం అందరిని మంత్రముగ్ధుల్ని చేసిందని వారు కొనియాడారు. తదునంతరం ప్రిన్సిపాల్ అప్సర్ బేగం మాట్లాడుతూ విద్యార్థినులు బతుకమ్మలు తీసుకువచ్చి, సంప్రదాయం ఉట్టి పడేలా పాటలతో బతుకమ్మ ఆడారు. తెలంగాణ సంస్కృతికి ప్రతీక బతుకమ్మ అన్నారు. ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా పూల పండుగ నిర్వహించడం మన గొప్పదనం అన్నారు. అనాదిగా వస్తున్న సంస్కృతిని పరిరక్షించుకుని భవిష్యత్ తరాలకు అందజేయాలన్నారు.బతుకమ్మ సంబురాల్లో బొడ్డెమ్మ(దుర్గాదేవి)ను బతుకమ్మతోపాటు తయారు చేసి ఆటపాటల అనంతరం నిమజ్జనం చేస్తారని తెలిపారు.దసరా అంటే రావణుడి దిష్టిబొమ్మలను దహనం చేయడం మాత్రమే కాదుబీ సత్యం, ధైర్యం మరియు ధర్మం వంటి సద్గుణాల ప్రాముఖ్యతను పిల్లలు అర్థం చేసుకునే సమయం ఇది. ఈ కార్యకలాపాలు పండుగకు ఉత్సాహాన్ని జోడించడమే కాకుండా వారి జీవితాంతం పిల్లలకు ఉండే విలువైన పాఠాలను కూడా అందిస్తాయని చెప్పారు. ఉత్సవాలు నిర్వహించిన విద్యార్థినులను కస్పాండెంట్ ప్రిన్సిపాల్ మరియు అధ్యాపక సిబ్బంది అభినందించారు. ఈ కార్యక్రమంలో, బానోత్ శ్రీనివాస్, బ్రిలియంట్ టీచర్స్,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# విద్యార్థులు లక్ష్యం వైపు దూసుకుపోవాలి







- విద్యతో పాటు సామాజిక స్పృహ కలిగి ఉండాలి
- అరుణోదయ జూనియర్ కళాశాల కళాశాల ప్రిన్సిపల్ రుక్మాధర్ రెడ్డి
- ఆటపాటలతో ఘనంగా కాలేజ్ ఫెస్ట్

**హన్మకొండ, అక్టోబర్01(ప్రజా జ్యోతి):**

విద్యార్థులు లక్ష్యం వైపు ఎక్కు పెట్టిన బాణంలా దూసుకుపోవాలని అరుణోదయ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ రుక్మాధర్ రెడ్డి అన్నారు. మంగళవారం భీమారంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో అరుణోదయ జూనియర్ కళాశాల ఫెస్ట్ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ రుక్మాధర్ రెడ్డి మాట్లాడుతూ గత సంవత్సర ఇంటర్మీడియట్ ఫలితాలలో స్టేట్ 470 మార్కులకు గాను 468 మార్కులతో ఫస్ట్ ర్యాంకు సాధించిన గుగులోత్,జస్వంత్ కు శు భాకాంక్షలు తెలుపుతూ ఆ విద్యార్థిని ఆదర్శంగా తీసుకొని మొదటి సంవత్సరం విద్యార్థులు అదేవిధంగా ద్వితీయ సంవత్సరం విద్యార్థులు మంచి మార్కులతో ఉత్తీర్ణత పొందాలని సూచించారు. విద్యార్థులకు చదువుతోపాటు మానసిక ఉల్లాసం కలిగించే క్రీడలలో పాల్గొని మానసికంగా శారీరికంగా దృఢ నిశ్చయంతో ఉండాలని వివరించారు. అదేవిధంగా రాబోయే సంవత్సరంలో కార్పోరేట్ విద్యాసంస్థల కి దీటుగా కొత్త గా కాంపిటేటివ్ ఎగ్జామ్స్ లక్ష్యంగా సపరేట్ బ్రాంచ్ ని ఏర్పాటుచేసి మధ్యతరగతి కుటుంబాల విద్యార్థులకు ఎంసెట్ జె డబ్ల్యూ ఈ మెయిన్స్ ర్యాంకులే లక్ష్యంగా విద్యార్థులను తీర్చిదిద్దాలని ఉపాధ్యాయ బృందాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో డీఐఈఓ గోపాల్ ,అరుణోదయ జూనియర్ కళాశాల డైరెక్టర్స్ సురేందర్ రెడ్డి , విజయ్ కుమార్ , రాజు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# రౌడీ, గూండా అంటే మొదట వినిపించే పేరు వినయ్ భాస్కర్

- తెరిచిన పుస్తకం నా జీవితం
- సొంత వదినను ఓడించిన చరిత్ర నీది
- నా ఫోన్ తెరిస్తే నీ పార్టీనే నిన్ను సస్పెండ్ చేస్తుంది
- మీ హయాంలోనే పెద్దమ్మ గడ్డ దళితులపై నాన్ బెయిలేబుల్ కేసులు
- వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి



**హన్మకొండ, అక్టోబర్01(ప్రజా జ్యోతి):**

వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో రౌడీ గూండా అంటే మొదట వినిపించే పేరు వినయ్ భాస్కర్ అని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. మంగళవారం కాంగ్రెస్ పార్టీ అనుమకొండ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ చూస్తే విజయ్ భాస్కర్ నటనకు ఆస్కార్ అవార్డు ఇవ్వచ్చు అని ఎద్దేవా చేశారు.పదేళ్లలో కలలు కన్న చరిత్ర వినయ్ భాస్కర్ ది అయితే పదినెలల్లో పడిలేచిన కెరటంలా అభివృద్ధి చేసిన చరిత్ర తనది అన్నారు. చేద్దాం చూద్దాం అంటూ పది సంవత్సరాలు కాలం వెళ్లదీశావు కానీ పది నెలల్లోనే నగర ప్రజల అభీష్టం మేరకు కాలోజీ కళాక్షేత్రం, నయీమ్ నగర్ బిడ్జి పూర్తి చేసిన చరిత్ర తనది అని అన్నారు. వినయ్ భాస్కర్ ఆయన అనుచరులు ఇన్ని రోజులుగా ప్రజల భూములను కబ్జా చేస్తూ రౌడీయిజం గూండాయిజం కొనసాగిస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేశారని సమయం వచ్చినప్పుడు అవన్నీ బయటపెడతానని అన్నారు. తనను వినయ్భాస్కర్ ఏదో చేస్తాననడం విడ్డూరంగా ఉంది అన్నారు. తను ఫోను తెరిస్తే వినయ్ భాస్కర్ ను ఛీ కొట్టి తన పార్టీ తనను సస్పెండ్ చేస్తుందని అన్నారు. తన జీవితం తెరిచిన పుస్తకం అని తన జీవితంలో జరిగిన అన్ని విషయాలు వరంగల్ పశ్చిమ ప్రజలకు తెలుసునని నువ్వు కొత్తగా చెప్పేది ఏమీ లేదని వినయ్ భాస్కర్ ను ఉద్దేశించి అన్నారు.బిసి ఐక్యత అంటునే నీ చుట్టూ ఒక్కరన్న బీసీలను ఎదగనిచ్చావ పుప్పాల ప్రభాకర్, సాంబయ్య లను ఎంత అనగదొక్కినవో మాకు తెలువదా అన్నారు. మరి బీసీ బిడ్డ ఆయిన తోట పవన్ ను మృత్యువు అంచుల వరకు వెళ్లే విధంగా ఎందుకు కొట్టించావు అని ప్రశ్నించారు. తను రెడ్డి అయిన తన చుట్టూ మొత్తం బీసీలే ఉంటారని అన్నారు. ఆస్ట్రేలియా పర్యటనకు పోయిన అక్కడ 10 ఏళ్ల తెలంగాణ ఉత్సవాలకు తనకు ఆహ్వానం వస్తే కుటుంబంతో పోయిన మాట వాస్తవమే ఆస్ట్రేలియా పర్యటనకు తనను ఆహ్వానించింది మి కవితక్క మాజీ శిష్యుడు, నీ బాధితుడు కొరబోయిన విజయ్ అన్నారు.అక్కడ నీ గురించి, నీ పార్టీ గురించి బాధితులు అంటున్న మాటలకు నువ్వు చచ్చిపోతావ్ అన్నారు.తీరు మార్చుకో కబ్జాలు చేసిన భూములను తిరిగి ఇచ్చేయి

నీ వ్యక్తిగత జీవితంమీద దెబ్బకొట్టొద్దు అని చూస్తున్న వినయ్ నా ఫోన్ తెరిస్తే నీ బ్రతుకు శంకరగిరి మాన్యాలే గుర్తుపెట్టుకో సహనాన్ని పరిక్షించకు తను నోరు విప్పితే నీ పార్టీనే నిన్ను సస్పెండ్ చేస్తుంది గుర్తుంచుకో అన్నారు. పెద్దమ్మ గడ్డ దళితులపై మీ హాయంలోనే నాన్ బెలేబుల్ కేసులు పెట్టించిన చరిత్ర దళితుల భూములను కబ్జా చేసిన వారిపై కేసులు నమోదు చేయించిన చరిత్ర తనది అన్నారు. కాళోజి కళాక్షేత్రం పనులు 25 శాతం మీరు చేస్తే 75 శాతం పనులు పూర్తి చేసింది కాంగ్రెస్ పార్టీనే అన్నారు. నయీమ్ నగర్ బ్రిడ్జి నిర్మాణం నువ్వు కలగని ఉండొచ్చు కానీ కష్టపడి నిధులు తెచ్చి పూర్తి చేయించింది మాత్రం మేమే అన్నారు. ఇప్పటికైనా వినయ్ అండ్ కో వారు పద్ధతి మార్చుకొని ప్రజలను ఇబ్బంది పెట్టడం మానుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఏం.ఎల్.సి, పుల్లా పద్మావతి, జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్ మొహమ్మద్ అజీజ్ ఖాన్, గ్రేటర్ వరంగల్ కార్పోరేషన్ ఫ్లోర్ లీడర్ తోట వెంకటేశ్వర్లు , కార్పొరేటర్లు జక్కుల రవీందర్ యాదవ్, విజయ శ్రీ రజాలి, మామిండ్ల రాజు, గుంటి శ్రీనివాస్, సీనియర్ నాయకులు బిన్నీ లక్ష్మణ్, సయ్యద్ రజాలి,పోతుల శ్రీమాన్, మొహమ్మద్ అంకుష్, అనుబంధ సంఘాల అద్యక్షులు బంక సరళ, జిల్లా ఎస్.సి. డిపార్టుమెంటు చైర్మన్ డాక్టర్ రామకృష్ణ, బొమ్మతి విక్రం, లీగల్ సెల్ జిల్లా అద్యక్షులు తోట వెంకట రాజ్ కుమర్, సీనియర్ నాయకులు రాంప్రసాద్, నల్ల సత్యనారాయణ తౌటం రవీందర్,, రహీమున్నిస్సా బేగం, గుంటి స్వప్న, కొలిపాక సతీష్, బంక సంపత్ యాదవ్, ఖుర్షీద్, డివిజన్ అద్యక్షులు ఎస్. కుమార్ యాదవ్, ఏ. శివాజీ తదితరులు పాల్గొన్నారు.

# రామానుజన్ గురుకుల్ పాఠశాలలో ఘనంగా ముందస్తు బతుకమ్మ వేడుకలు

- ఆటపాటలతో అలరించిన విద్యార్థులు



**హన్మకొండ, సెప్టెంబర్ 30(ప్రజా జ్యోతి):**

హనుమకొండ బాలసముద్రంలోని రామానుజన్ గురుకుల్ పాఠశాలలో ముందస్తు బతుకమ్మ వేడుకలు పాఠశాల చైర్మన్ అనిల్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు సాంప్రదాయ దుస్తులతో బతుకమ్మలను పేర్చుకొని ఆడి పాడి భక్తి పరవశంలొ మునిగితేలారు. ఈ సందర్భంగా పాఠశాల సెక్రటరీ విజయకుమార్ మాట్లాడుతూ ప్రపంచంలో ఎక్కడ లేని విధంగా పూలనే దేవతగా భావించి పూజించే గొప్ప సంస్కృతి తెలంగాణలో ఉంది అన్నారు. పువ్వులలొ గౌరమ్మను ప్రతిష్టించి తొమ్మిది రోజుల పాటు ఆడి పాడి చివరి రోజున పెద్ద బతుకమ్మగా వేడుకలను ఘనంగా నిర్వహిస్తామని తెలిపారు. దానిలో భాగంగానే సాంస్కృతి సాంప్రదాయాలను విద్యార్థులకు తెలుపాలని ఉద్దేశంతో పాఠశాలలో ముందస్తు బతుకమ్మ వేడుకలను నిర్వహించమని తెలిపారు. ఈ వేడుకలలో విద్యార్థులు ఎంతో సంతోషంగా ఆహ్లాదకరమైన వాతావరణంలో ఆడి పాడారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ జనార్దన్ రెడ్డి, శ్రీలత, కొమురయ్య, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఎంబిబిఎస్ సీటు సాధించిన మోక్షిత్ కుమార్.



**పరకాల, అక్టోబర్ 01, ప్రజా జ్యోతి.**

హన్మకొండ జిల్లా పరకాల మండలం నాగారం గ్రామానికి చెందిన పల్లెర్ల విద్యాసాగర్ గీతదేవిల కుమారుడు పల్లెర్ల మోక్షిత్ కుమార్ నీట్ పరీక్షలో ర్యాంక్ సాధించి సింగరేణి ఇన్స్టిట్యూట్ అఫ్ మెడికల్ గవర్నమెంట్ కాలేజీ రామగుండం లో ఎంబిబిఎస్ సీటు సాధించాడు. కడు పేదరికం నుండి ప్రైవేట్ విద్యను అభ్యసించే స్థోమత లేక,తల్లితండ్రుల పేరు నిలబెట్టాలనే తపనతో చిన్నప్పటి నుండి ప్రభుత్వ పాఠశాలలో 5వ-10వ తరగతి వరకు టి ఎస్ ఆర్ ఎస్ వేలేరు గురుకులంలో, ఇంటర్మీడియట్ సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాల అలుగునూర్ లో చదివి ఎంబిబిఎస్ సీటు సాధించడంతో పలువురు ఆయనను అభినందించారు.ద

# వయోవృద్ధుల చట్టాల అమలుకు అన్ని శాఖలు సిద్ధం

-పరకాల ఆర్డిఓ కే. నారాయణ.



**పరకాల, అక్టోబర్ 01, ప్రజా జ్యోతి.**

వయోవృద్ధులు తమ వారసులు, కుటుంబ సభ్యుల ద్వారా అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని, వారి ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి తల్లిదండ్రులు- వయోవృద్ధుల సంక్షేమ చట్టం 2007 వచ్చిందని, అట్టి చట్టాన్ని వయోవృద్ధులు సద్వినియోగపరుచుకోవాలని పరకాల రెవెన్యూ డివిజనల్ అధికారి కే నారాయణ పిలుపునిచ్చారు. మంగళవారం పరకాల కాలేజీ గ్రౌండ్ లోని వయో వృద్ధుల సంక్షేమ సంఘం పరకాల అధ్యక్షులు రేపాల నరసింహ రాములు అధ్యక్షతన అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పరకాల ఆర్డిఓ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సమావేశంలో పరకాల ప్రభుత్వాసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ గౌతమ్, వయవృద్ధుల సంక్షేమ సంఘం పరకాల గౌరవాధ్యక్షులు భూషి ప్రభాకర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కే సమ్మయ్య, ముఖ్య సలహాదారులు డాక్టర్ సిరికొండ శ్రీనివాస్ చారి, ఉపాధ్యక్షులు పోరండ్ల కైలాసం, ముదురుకోళ్ల సంపత్, ఐ సి డి ఎస్ హబ్ కోఆర్డినేటర్ కళ్యాణి తదితరులు పాల్గొని ప్రసంగించారు.

# యువత రక్తదానం చేయడం అభినందనీయం

**-హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య.**




హనుమకొండ జిల్లా ప్రతినిధి: అక్టోబర్ 01, ప్రజా జ్యోతి.

ఆపదలో ఉన్నవారికి దాతలు రక్తదానం చేయడం వలన ప్రాణదాతలుగా నిలుస్తారని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు. మంగళవారం హనుమకొండ సుబేదారిలోని రెడ్ క్రాస్ సొసైటీ లో అహ్మదీయ, నేతాజీ యువ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పి. ప్రావీణ్య మాట్లాడుతూ ఆపదలో ఉన్నవారికి ఉపయోగపడే విధంగా యువత రక్తదానం చేయడం అభి నందనీయమన్నారు. రక్తదానం చేసేందుకు ముందుకు వచ్చేవిధంగా ప్రోత్సహించిన నిర్వాహకులకు కలెక్టర్ అభినందనలు తెలిపారు. తలసేమియా వ్యాధిగ్రస్థులకు కలెక్టర్ పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా యాభై మంది యువకులు రక్తదానం చేసి రెడ్ క్రాస్ ప్రతినిధులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ ఛైర్మన్ డాక్టర్ విజయేందర్ రెడ్డి, అహ్మదీయ యూత్ అసోసియేషన్ నాయకులు ఆసిఫ్, రెడ్ క్రాస్ ప్రతినిధులు, యువకులు పాల్గొన్నారు.

## సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ టి జి మహిళా అధ్యక్షురాలుగా సూర స్రవంతి



హనుమకొండ జిల్లా ప్రతినిధి: అక్టోబర్ 01, ప్రజా జ్యోతి.

సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ తెలంగాణ రాష్ట్ర మహిళ అధ్యక్షురాలుగా సూర స్రవంతిని నియమిస్తూ సంస్థ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్ నియామక పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా స్రవంతి మాట్లాడుతూ నాపై నమ్మకంతో ఈ పదవి ఇచ్చినందుకు సంతోషంగా ఉందని సమాజం మహిళ శక్తిని మేల్కొలుపుతూ జరుగుతున్న అవినీతిని అంతమొందించడానికి తనవంతు కృషి చేస్తానని అన్నారు. సముచిత స్థానం రావడానికి సహకరించిన జాతీయ ఉపాధ్యక్షులు ఏటి ఆంజనేయులు, జాతీయ ప్రధాన కార్యదర్శి చంటి ముదిరాజ్, రాష్ట్ర అధ్యక్షులు ఎలిగేండ్ల వెంకటేష్ లకు కృతజ్ఞతలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లం వెంకటేష్, రాష్ట్ర కార్యదర్శి గుండెల రాయుడు, వరంగల్ జిల్లా కన్వీనర్ విజయలత, మహేష్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, నమిండ్ల హరీష్, అక్కెల్లి పవన్ కళ్యాణ్, అక్కెల్లి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఫ్యామిలీ డిజిటల్ కార్డు కోసం వివరాలు పక్కాగా సేకరించాలి






**-ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తులు పరిష్కరించాలి.**
**-రెండు పడక గదులు పంపిణీ చేయాలి.**
**-కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలి.**
**-వీడియో కాన్ఫరెన్స్ లో రెవెన్యూ, హౌసింగ్, సమాచార శాఖ మంత్రి పొంగులేటి.**

హనుమకొండ జిల్లా ప్రతినిధి: అక్టోబర్ 01, ప్రజా జ్యోతి.

ఫ్యామిలీ డిజిటల్ కార్డు కోసం వివరాలు పక్కాగా సేకరించాలని ఆయా జిల్లా కలెక్టర్లను రెవెన్యూ, హౌసింగ్, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదేశించారు. ఫ్యామిలీ డిజిటల్ కార్డు, ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తులు, రెండు పడక గదులు, కొనుగోలు కేంద్రాల ఏర్పాటు అంశాలపై ఆయా జిల్లాల కలెక్టర్లతో మంత్రి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి హైదరాబాద్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మంగళవారం నిర్వహించగా, జిల్లా కలెక్టర్ ప్రావీణ్య హాజరయ్యారు. అనంతరం మంత్రి మాట్లాడారు. ఈ నెల 3వ తేదీ నుంచి ఫ్యామిలీ డిజిటల్ కార్డు కోసం పైలట్ ప్రాజెక్టు కింద రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గంలోని ఒక మున్సిపల్, గ్రామంలో కుటుంబాల వివరాలు ఇంటింటికీ తిరిగి సేకరించాలని, దీనికి నోడల్ ఆఫీసర్ ను నియమించాలని సూచించారు. సర్వే సందర్భంగా ఆయా కుటుంబాల్లో పుట్టిన, మరణించిన వారి వివరాలు తీసుకొని ఎంట్రీ చేయాలని ఆదేశించారు. ఈ నెల 8 వ తేదీ వరకు ఇది పూర్తి చేయాలని, 9 వ తేదీ స్క్రూటినీ ఉంటుందని, 10 వ తేదీన రిపోర్ట్ సబ్మిషన్ ఉంటుందని తెలిపారు. ఈ పైలట్ ప్రాజెక్టు ఆధారంగా రాష్ట్ర వ్యాప్తంగా మిగితా సర్వే పనులపై ముందుకు వెళ్తామని స్పష్టం చేశారు. అనంతరం ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తులు ఏ ఏ జిల్లాలో ఎన్ని ఉన్నాయి? ఎన్ని పూర్తి చేశారో అడిగి తెలుసుకున్నారు. ఆయా దరఖాస్తులు నిబంధనల ప్రకారం పరిష్కరించాలని ఆదేశించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఎన్ని రెండు పడక గదులు పంపిణీకి సిద్ధంగా ఉన్నాయో వివరాలు తెలుసుకున్నారు. ఇంకా ఏమైనా పనులు చేయాల్సి ఉంటే వెంటనే పూర్తి చేసి, త్వరలో పంపిణీ చేసేందుకు సిద్ధం చేయాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. సన్న వడ్లకు రాష్ట్ర ప్రభుత్వం క్వింటాలుకు రూ. 500 అదనంగా అందజేయనుందని తెలిపారు. సన్న, దొడ్డు వడ్ల సేకరణకు ప్రత్యేక కేంద్రాలు ఏర్పాటు చేయాలని సూచించారు. సన్న వడ్ల లో దొడ్డు వడ్లు కలవకుండా చూసుకోవాలని, వ్యవసాయ అధికారి పరిశీలించిన తర్వాత వాటిని పంపాలని పేర్కొన్నారు. రైతులకు ఏ ఇబ్బందులు రాకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని మంత్రి, సీఎస్ ఆదేశించారు. జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య మాట్లాడుతూ ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తులు త్వరిత్తగతిన పూర్తి చేస్తామని కలెక్టర్ తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్సు లో జిహెచ్ఎంసి కమీషనర్ అశ్విని తనాజీ వాకాడే, అదనపు కలెక్టర్ వెంకటరెడ్డి, రెవెన్యూ డివిజనల్ అధికారులు వెంకటేశ్వర్లు, నారాయణ, సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# హైడ్రా పై ప్రభుత్వం వైఖరి స్పష్టం చేయాలి

**- చెరువులు, కుంటల ఆక్రమణలపై శ్వేత పత్రం ప్రకటించాలి**
**- జీవో 58,59 ప్రకారం పేదల ఇండ్లు క్రమబద్ధీకరించాలి**
**- నల్ల చట్టాలు తెచ్చిన బీజేపీ రైతుల పేరుతో దొంగ దీక్షలు**
**- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ఫైర్**




హన్మకొండ, అక్టోబర్01(ప్రజా జ్యోతి):

హైడ్రా పై ప్రజలు భయాందోళనలకు గురవుతున్నందున దాని పరిధి, పరిమితి పై రాష్ట్ర ప్రభుత్వం తన వైఖరి స్పష్టం చేయాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు డిమాండ్ చేశారు. మంగళవారం హనుమకొండ బాలసముద్రంలోని సిపిఐ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ హైడ్రా మొదట ఎన్ కన్వెన్షన్ కూల్చివేసినప్పుడు ప్రజామోదం లభించిందని, కానీ పేదల ఇండ్లు కూల్చిన తరువాత వారి హృదయ విధారక సన్నివేశాలు సూచిన తరువాత అభిప్రాయం మారిందని అన్నారు. హైడ్రా మిస్ ఫైర్ అయినట్లు కనిపిస్తున్నదని,దానిని విధ్వంసానికి కాకుండా అభివృద్ధికి, వికాసానికి వినియోగించాలని సూచించారు. రాష్ట్రంలో చెరువులు, కుంటలు ఎన్ని ఉన్నాయో, ఎక్కడ ఆక్రమణలు జరిగాయో శ్వేత పత్రం ప్రకటించాలన్నారు. కొందరు పెద్దలు వాటిని ఆక్రమించి విల్లాలు, ఫామ్ హౌస్ లు, కన్వెన్షన్ లు నిర్మిస్తే మరికొన్ని చోట్ల పేదలు అన్ని అనుమతులు తీసుకుని ఇండ్లు కట్టుకొని నివాసం ఉంటున్నారని చెప్పారు.సిపిఐ ఆద్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా లక్షలమంది పేదలకు ఇండ్ల స్థలాలకై పోరాటాలు జరిపామని, అలాంటి పేదలకు జీవో 58,59 ప్రకారం ఇండ్లు క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేశారు. హైడ్రా ను హైదరాబాద్ కే పరిమితం చేయాలని,జిల్లాలకు తేవద్దని హితవు పలికారు. చెరువులు,కుంటలు ఉపయోగ పడేవే అయితే పేదలకు ప్రత్యామ్నాయం చూపాలన్నారు. సిఎం రేవంత్ రెడ్డి ఇప్పటికైనా హైడ్రా సుడిగుండం నుండి బయటపడి పాలనపై దృష్టి పెట్టాలని సూచించారు.ఎన్నికలలో ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నారు. ఎప్పుడు అవకాశం వస్తుందా అని చూస్తున్న బీఆర్ఎస్, బీజేపీ లకు హైడ్రా కూల్చివేతలు అవకాశంగా విమర్శలు చేస్తున్నాయని, వారి మాటలు దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉన్నాయని అన్నారు. రైతులకు నల్ల చట్టాలు తెచ్చిన బీజేపీ నాయకులు కూడా రైతులకు రుణ మాఫీ చేయాలని దొంగ దీక్షలు చేస్తున్నారని దుయ్యబట్టారు. రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఇండ్లపై ఈడి దాడులు జరుపడంపై కూనంనేని స్పందిస్తూ బీజేపీ నాయకులపై ఈడి, ఐటి దాడులు ఎందుకు చేయడం లేదని, వారంతా సచ్చీలురా అని ప్రశ్నించారు. ఈ విలేఖరుల సమావేశంలో సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు నేదునూరి జ్యోతి, జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి,జిల్లా మాజీ కార్యదర్శి సిరబోయిన కర్ణాకర్, రాష్ట్ర సమితి సభ్యులు పంజాల రమేష్, ఆదరి శ్రీనివాస్, మండ సదాలక్ష్మి, ఎన్. అశోక్ స్టాలిన్, జిల్లా సహాయ కార్యదర్శులు తోట బిక్షపతి, మద్దెల ఎల్లేష్, జిల్లా నాయకులు కర్రె లక్ష్మణ్, మునిగాల బిక్షపతి, బాషబోయిన సంతోష్, వేల్పుల సారంగపాణి, ఏశబోయిన శ్రీనివాస్, శంకర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# రైతన్నకు మొండిచెయ్యి..

-రుణమాఫీ అందని రైతులెందరో!
-నేటికీ జాడలేని రైతు భరోసా
-వానకాలం అవస్థల ఎవుసం
-కొత్త రుణాలూ అరకొరే సాగర్‌లో నీళ్లున్నా సాగునీటికి కటకట
-రైతన్నను వెంటాడుతున్న ప్రభుత్వ వైఫల్యాలు
-ముగిసిన వానకాలం నేటి నుంచి యాసంగి షురూ

డోర్నకల్ అక్టోబర్ 1( ప్రజా జ్యోతి)....

వ్యవసాయంలో రైతులకు వానకాలం సీజన్ కీలకం. తరితోపాటు మెట్ట పంటలతో భూములన్నీ సాగులోకి వస్తాయి. ఏప్రిల్‌లో భూములను చదును చేయడం, ఆ తర్వాత దుక్కులు దున్నడంతో మొదలయ్యే వానకాలం సీజన్ సెప్టెంబర్‌తో ముగుస్తుంది. అక్టోబర్ నుంచి యాసంగి సీజన్ మొదలవుతుంది. సోమవారంతో వానకాలం సీజన్ ముగిసినా వ్యవసాయంలో కీలకమైన సాగునీటి విడుదల, రైతు భరోసా, రుణమాఫీ, కొత్త రుణాల జారీ వంటి విషయాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు మొండిచెయ్యి చూపింది. గతంలో కేసీఆర్ సర్కార్‌లో రైతుల అవసరాలకు తగ్గట్లుగా ప్రభుత్వం ఎంతో తోడ్పాటును అందించింది. ప్రస్తుతం కాంగ్రెస్ సర్కారు మాటలకే పరిమితమై క్షేత్రస్థాయిలో రైతుల పట్ల నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నదన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అందని రైతు భరోసా వ్యవసాయాన్ని పండుగలా మార్చాలన్న ఉద్దేశ్యంతో కేసీఆర్ సర్కార్ 2018 వానకాలం సీజన్ నుంచి రైతుబంధు పేరుతో పెట్టుబడి సాయానికి శ్రీకారం చుట్టింది. తొలుత ఎకరాకు రూ.4వేల చొప్పున ప్రారంభించి తర్వాత రూ.5వేలకు పెంచింది. ఏటా రెండు సీజన్లల్లో రైతుబంధు డబ్బును నేరుగా రైతుల ఖాతాల్లో జమ చేస్తూ వచ్చింది. 2023 వానకాలంలో పట్టాదారు పాస్‌పుస్తకం ఉన్న ప్రతి రైతుకూ ఎకరాకు రూ.5వేల చొప్పున పెట్టుబడి సాయం అందించింది. వరుసగా 11వ సీజన్ గత వానకాలంలో ఉమ్మడి జిల్లాలోని 11లక్షల మంది రైతులకు రూ.1,300 కోట్లను పెట్టుబడి సాయంగా వారి ఖాతాల్లో జమ చేసింది. గతేడాది జూన్ 26 మొదలు చివరి రైతు వరకు సాయం అందించింది. క్రమం తప్పకుండా రైతుబంధు డబ్బు జమ చేయడంతో రైతులు సాగులో నిలదొక్కుకోగలిగారు. 2014.. తెలంగాణ రాష్ట్రం ఏర్పడే నాటికి ఉమ్మడి జిల్లాలో 13లక్షల ఎకరాల్లో మాత్రమే పంటలు సాగు అయ్యేవి. పెట్టుబడి సాయంగా ఇచ్చే రైతుబంధుకుతోడు నిరంతర ఉచిత విద్యుత్, సాగునీటి కల్పనకు కేసీఆర్ ప్రభుత్వం ప్రాధాన్యం ఇవ్వడంతో 22లక్షల ఎకరాలకు సాగు విస్తీర్ణం పెరిగింది. కాగా, ఇప్పుడు పంటల సాగు ఆరంభంలో కీలకమైన రైతు బంధుపై కాంగ్రెస్ ప్రభుత్వం కక్ష గట్టినట్లు వ్యవహరిస్తున్నది. రైతుబంధును రైతుభరోసాగా పేరు మార్చి ఎకరాకు వచ్చే సాయాన్ని కూడా 7,500 రూపాయలకు పెంచుతామని ప్రకటించినా.. వానకాలం సీజన్ ముగిసే వరకు కూడా అందించలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పిన ప్రకారం రైతుభరోసా అందిస్తే రూ.2వేల కోట్లకు అటూఇటుగా రైతులకు దక్కేవి. ఇప్పుడు యాసంగి సీజన్ కూడా షురూ అవడంతో అసలు రైతుభరోసా ఇస్తారో, లేదోనన్నది ప్రశ్నార్థకంగా మారింది. కొత్తగా పంట రుణాలేవి? వానకాలంలో సీజన్‌లో ప్రభుత్వ తీరుతో బ్యాంకులు కూడా తీవ్ర అయోమయంలో పడ్డాయి. రుణమాఫీపై స్పష్టత లేకపోవడంతో బ్యాంకులు రైతులకు కొత్తగా పంట రుణాలు ఇవ్వడంలో ఆచితూచి వ్యవహరిస్తున్నాయి. దాంతో వార్షిక రుణ ప్రణాళికలో సగం మాత్రమే పంట రుణాలు రైతులకు అందాయి. వాటిల్లోనూ చాలా వరకు రుణమాఫీ జరిగిన రైతులకే కొత్త రుణాలు ఇచ్చాయి. రుణమాఫీ కోసం ఎదురుచూస్తున్న రైతుల్లో మెజార్టీ భాగం కొత్తగా పంట రుణాలకు నోచలేదు. ఓవైపు పెట్టుబడి సాయంగా అందాల్సిన రైతు భరోసా డబ్బులు రాక కొత్తగా పంట రుణాలు లేక రైతులు ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. లీడ్‌బ్యాంక్ అధికారుల లెక్కల ప్రకారం ఉమ్మడి జిల్లాలో ఈ సీజన్‌లో రూ.18,469 కోట్ల పంట రుణాలకు గానూ కేవలం రూ.9,100 కోట్ల మేరకే జారీ చేశారు. లక్ష్యంలో 50 శాతమే కొత్త పంట రుణాలు అందాయి. ఎన్నో ఆశలు పెట్టుకున్న రుణమాఫీ కాక, రెగ్యూలర్‌గా రావాల్సిన రైతుభరోసా అందక, కొత్త పంట రుణాలు లేక వానకాలం అంతా రైతులకు నిరాశే మిగిలింది. సగంలోనే నిలిచిన రుణమాఫీ



కాంగ్రెస్ సర్కార్ ఆర్భాటంగా ప్రకటించిన 2లక్షల రుణమాఫీ సగంలోనే నిలిచిపోయింది. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో మొత్తం 6 లక్షల మంది రైతులు రుణమాఫీకి అర్హులుగా ఉంటారని అంచనా వేసినా, ఆచరణలో మాత్రం 3.39లక్షల మందికే వర్తింపజేశారు. ఇంకా రెండున్నర లక్షల మంది రైతులు రుణమాఫీ కోసం ఎదురుచూస్తున్నారు. చెప్పులు అరిగేలా అధికారులు, బ్యాంకుల చుట్టూ ప్రదక్షిణ చేస్తున్నారు. రేషన్ కార్డు ప్రమాణికంగా తీసుకోవడంతో అర్హులైన రైతులెందరో రుణమాఫీకి దూరమయ్యారు. రుణమాఫీ కానీ రైతులకు భరోసా ఇచ్చే వారే కరువయ్యారు. రేషన్‌కార్డు లేని వారి విషయంలో కుటుంబ నిర్ధారణ సర్వే పేరుతో నెలన్నర రోజులుగా కాలయాపణ చేస్తున్నారు. ఆధార్ కార్డు, పట్టాదారు పాస్‌పుస్తకం, బ్యాంకు అకౌంట్ నెంబర్లల్లో తప్పుల సవరణ, పేర్లలో తేడాల సవరణతోనూ వేలాది మంది రైతు బంధుకు దూరమయ్యారు. వారి వివరాల సేకరణ ఎప్పుడన్నది ప్రభుత్వం చెప్పడం లేదు. దాంతో రైతులంతా తీవ్ర ఆగ్రహంతో ఉమ్మడి జిల్లా అంతటా ధర్నాలు, రాస్తారోకోలు చేస్తున్నారు. ఇదే సమయంలో గతంలో కేసీఆర్ సర్కారు లక్ష రుణమాఫీలో భాగంగా ఉమ్మడి జిల్లాలో రూ.99,999 వరకు రుణమాఫీ చేసిన విషయం తెలిసిందే. ఆ మేరకు 4.08 లక్షల మంది రైతులకు రూ.2,159 కోట్లను రుణమాఫీ చేసింది. కానీ నేటి కాంగ్రెస్ సర్కార్ 2 లక్షల వరకు రుణమాఫీ చేసినా రైతుల సంఖ్య 3.39లక్షలకు దాటకపోవడం గమనార్హం. దాంతో మిగతా వారికి రుణమాఫీ ఎప్పుడన్నది తెలియని పరిస్థితి నెలకొంది. సాగునీటికి తప్పని రణం ప్రకృతి కరుణించి కృష్ణానది ఉప్పొంగినా ఆ నీటిని సాగు అవసరాలకు మళ్లించడంలోనూ ప్రభుత్వం వైఫల్యం కొట్టిచ్చినట్లు కనిపించింది. నిత్యం సాగునీటి కోసం రైతుల చేసిన ఆందోళనలే అందుకు సాక్ష్యం. నాగార్జునసాగర్ నుంచి వందల టీఎంసీల నీరు సముద్రంలో కలిసినా సాగర్ ఎడమ కాల్వతోపాటు ఏఎమ్మార్పీ ప్రధాన కాల్వ, వరద కాల్వల పరిధిలోని ఆయకట్టు చివరి భూములు సాగునీటికి నోచలేదు. ఎడమ కాల్వకు గండ్లు పడడంతో పలు దఫాలుగా నీటి విడుదల నిలిచిపోయి అనేకచోట్ల పంటలు ఎండిపోయాయి. మేజర్ల కింద చివరి భూములకు సైతం ఆరంభంలో నీరు పారలేదు. మరోవైపు ఏఎమ్మార్పీలో నాలుగు మోటార్లకు గానూ మూడే పని చేశాయి. ప్రభుత్వ నిర్లక్ష్యంతో ఒక మోటార్ సీజన్ మొత్తం రిపేర్‌లోనే ఉండడంతో కీలకమైన డి-37, 39, 40 డిస్ట్రిబ్యూటరీ పరిధిలోని చెరువులు, కుంటలకు నీళ్లు చేరలేదు. 80 వేల ఎకరాలకు నీరు అందించాల్సిన వరద కాల్వ ఆయకట్టులో సైతం నిత్యం రైతుల ఆందోళనలే సాగాయి. ఆయకట్టు చివరలోని మాడ్గులపల్లి, తిప్పర్తి మండలాల్లోని 30వేల ఎకరాల్లో అరకొరగా నీరు అందింది. దాంతో పండ్ల తోటలు, వరి సాగుకు తీవ్ర ఇబ్బందులు ఎదురయ్యాయి. స్థానికంగా చెప్పుకోదగిన వర్షాలు లేకపోవడంతో కాల్వల ద్వారా సాగునీటి కోసం రైతులు అవస్థ పడ్డారు. ప్రభుత్వం వైపు పర్యవేక్షణ లోపం, జిల్లా మంత్రుల పట్టింపులేనితనంతో రైతులు సాగు నీటి కోసం తండ్లాడాల్సి వచ్చింది.

## రక్త దానశిబిరాన్ని విజయవంతము చేయండి

- కాంగ్రెస్ సేవాదళ్ జిల్లా అధ్యక్షులు నకిరే కంటి మోహన్ గౌడ్



హన్మకొండ, అక్టోబర్01(ప్రజా జ్యోతి):

హైదరాబాద్ గాంధీభవంలో గాంధీ జయంతిని పురస్కరించుకొని బుధవారం తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు మిద్దేలజితేందర్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు కాంగ్రెస్ సేవాదళ్ జిల్లా అధ్యక్షులు మంగళవారం తెలిపారు.హన్మకొండలొ ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలొ మోహన్ గౌడ్ మాట్లాడుతూ రక్తదాన శిబిరానికి ముఖ్యఅతిథిగా టిపిసిసి అధ్యక్షుడు బోమ్మ మహేష్ కుమార్ గౌడ్ హాజరవుతున్నరని తెలిపారు. వరంగల్ జిల్లాలోని సేవాదళ్ కార్యకర్తలు రక్త దాన శిబిరానికి అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని మోహన్ గౌడ్ విజ్ఞప్తి చేశారు.

## ఉత్తమ్ కుమార్ రెడ్డి తండ్రికి నివాళులర్పించిన పరకాల ఎమ్మెల్యే



హనుమకొండ జిల్లా ప్రతినిధి: అక్టోబర్ 01, ప్రజా జ్యోతి.

రాష్ట్ర నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తండ్రి నలమంద పురుషోత్తం రెడ్డి మృతి చెందిన విషయం తెలిసి మంగళవారం హైదరాబాద్ కొండాపూర్ లోని వారి నివాసానికి వెళ్లి పురుషోత్తమ్ రెడ్డి చిత్ర పటానికి పూలు వేసి శ్రద్ధాంజలి ఘటించి నివాళులర్పించిన పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి. ఆయనతో పాటు ఎమ్మెల్సీ కోదండరాం, వరంగల్ కూడా చైర్మన్ ఇనుగాల వెంకట్రామిరెడ్డి పాల్గొన్నారు.